కర్నూలు | నంద్యాల
వార్త
3 డిసెంబర్ 2025 బుధవారం పేజీలు 4


# శివనామ స్మరణతో.. శ్రీగిరి క్షేత్రం..!



**శ్రీశైలం ప్రాజెక్టు డిసెంబర్ 2,ప్రభాతవార్త**

శ్రీశైలం మహా పుణ్యక్షేత్రం శివ నామ స్మరణముతో మారుమోగుతుంది. ఓం నమశ్శివాయ అంటూ శివమాల ధరించిన భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలం కు చేరుకుంటున్నారు. మల్లన్న దర్శనం కోసం క్యూలైన్లన్నీ శివ స్వాములతో నిండిపోయాయి. భక్తిశ్రద్ధలతో మాల ధరించిన దీక్ష వరులు శ్రీశైలంకు చేరుకొని శివదీక్ష శిబిరాల్లో ఇరుముడిని సమర్పిస్తున్నారు.కార్తీక మాస శివ దీక్ష విరమణలు ఈనెల 5వ తేదీతో ముగియనున్నాయి. కాగా ఇరుముడి విరమణకు శ్రీశైల దేవస్థానం అధికారులు శివదీక్ష శిబిరాల్లో శివ భక్తులకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేశారు. సకాలంలో శివ స్వాములకు దర్శన భాగ్యం కల్పించే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంతో ఉంటున్నారు. దర్శనం క్యూ లైన్లు, కంపార్ట్మెంట్లు లో ఉన్న భక్తుల విషయాలపై ఈవో ఎం. శ్రీనివాసరావు ఎప్పటికప్పుడు తెలుసుకొని అధికారులకు సూచనలు చేస్తున్నారు. క్షేత్ర పురవీధులన్నీ శివ స్వాములతో సందడిగా మారాయి.



## విధులను నిర్లక్ష్యం చేస్తే.. కఠినచర్యలు

**ప్యాపిలి డిసెంబర్2, ప్రభాతవార్త :**

సచివాలయంలో పని చేసే ఉద్యోగులు విధులను నిర్లక్ష్యం చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్యాపిలి గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ గ్రామాలలో సచివాలయాలకు సమయం పాలన పాటించడం లేదని, విధులకు సరిగ్గా పాటించక గ్రామంలో ప్రజలకు అందుబాటు లేకుండ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంకు హాజరు కావడం లేదని, గ్రామాలలో పరిశుభ్రత లేదని తెలిపారు. పంచాయితీ సెక్రటరీలు వేరే వేరే ఊర్లలో నివసిస్తూ గ్రామంలో డ్యూటీ చేయాల్సింది సమయం పాలన పాటించడం లేదని మండిపడ్డారు.ఇదే తరహాలో పనిచేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. గ్రామాలలో ప్రజలకు అందుబాటు ఉండి పారిశుద్ధం లేకుండ చేయాలని కోరారు.ఎమ్మెల్యేగా నేను చేస్తున్నాను అయినప్పటికీ నాకు 60శాతం ఉందన్నారు.. సచివాలయాలు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రధాన ద్వారమని, ప్రతి సిబ్బంది తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ప్రజలు ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు తీసుకువస్తే వాటిని తక్షణమే పరిష్కరించాలి, నిర్లక్ష్యం లేదా ఆలస్యం అసహ్యాకరమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో డిఎల్ డివో నరసింహారెడ్డి, తాహసిల్దార్ భారతి, డిప్యూటీ ఎంపీడీవో, ప్రభాకర్, ఈవో శివకుమార్ గౌడ్, ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, తుప్పల శ్రీనివాసులు, ఖాజాపీరా, లక్ష్మీనారాయణ యాదవ్, కొంగనపల్లి మధు, ఎస్కే వలీ, పుల్లయ్య, వెంకటేష్,సచివాలయ సిబ్బంది,అధికారులు తదితరులు పాల్గొన్నారు..




# డోన్..లూటీ..!

- రూ.270కోట్ల అప్పుతో దేశం విడిచిన బడా రియల్టర్
- ఒక్క డోన్,కర్నూల్ నుంచే రూ.150కోట్లకు పైగా అప్పులు
- బెంగుళూర్ హెడ్ ఆఫీస్‌గా వ్యాపార కార్యకలాపాలు
- కర్నూలు, అనంతపురంలోనూ రియల్‌ఎస్టేట్ సబ్ ఆఫీస్‌లు
- రూ.125కోట్ల ఆస్థులు.. రూ.270కోట్ల అప్పులున్నట్లు సమాచారం
- ఒకే కుటుంబానికి రూ.13కోట్ల అప్పు...అందరిదీ రూ.50లక్షలుపైనే
- రాజకీయనాయకులు, డాక్టర్లు, వ్యాపారులు, అడ్వకేట్లేనుంచే అప్పులు




**డోన్, ప్రభాతవార్త :**

డోన్ పట్టణంలోని డబ్బంతా లూటీ జరిగింది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా కోట్లాది రూపాయల 'లూటీ' నిట్టనిలువునా చేసినట్లైంది. డోన్ పట్టణంలో ప్రధాన ఆర్థిక వనరులుగా ఉన్నటువంటి ప్రముఖులనుంచి అప్పు రూపంలో సేకరించిన కోటాను కోట్లతో బడా రియల్ కంపెనీ యజమాని రియల్ బోర్డు తిప్పేసి ఫలాయనం చిత్తగించారన్న వార్త డోన్, బెంగుళూరు, అనంతపురం, కర్నూలు నగరాల్లో దావానలంలా వ్యాపించింది. ఇన్ని కోట్ల రూపాయలు అప్పుగా తీసుకుని వ్యాపారి దేశం వదిలి పారిపోవడంతో డోన్ పట్టణం మొత్తం డబ్బంతా లూటీ జరిగినట్లూంది. ప్రముఖ వ్యాపారులు, పేరెన్నికగన్న డాక్టర్లు, అడ్వకేట్స్, కీలక రాజకీయనాయకులే టార్గెట్‌గా చేసిన అప్పులను చెల్లించలేక దేశం వీడిన ఘటన 15రోజులతర్వాత వెలుగులోకి వచ్చింది. రూ.13కోట్ల ఒకే కుటుంబానికి చెందిన వారినుంచే అప్పు తీసుకున్నట్లు సమాచారం. అంతేగాకుండా పత్తికొండ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ అధికారపార్టీ నాయకుడొకరు రియల్ కంపెనీ యజమానికి సమీప బంధువు కావడంతో వారివద్దనుంచి కూడా ఏకంగా రూ.5కోట్లకు పైగానే అప్పును తీసుకున్నట్లు తెలుస్తోంది. ఒక్కొక్కరికి ఒక్కో చరిత్ర కాగా అసలుకు చెల్లించే వడ్డీని మాత్రం సక్రమంగా చెల్లించేవాడన్న పేరుండటంతో ఆ వ్యాపారికి అప్పను ఇచ్చేందుకు ప్రముఖులైన ఆర్థిక ఆసాములు క్యూ కట్టారనడంలో సందేహం లేదు. ప్రతి ఒక్కరినుంచి రూ.50లక్షలకు పైగానే ఆ వ్యాపారి అప్పుగా తీసుకుని ఏళ్ళతరబడి వడ్డీని గత నెల అక్టోబరు వరకు కూడా సక్రమంగా చెలించినట్లు వారి కంపెనీ ప్రతినిధులద్వారా తెలిసింది. వివరాల్లోకి వెల్తే....

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డోన్ పట్టణంలో నివాసముంటూ బెంగుళూరు ప్రధాన కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగంలో ప్రముఖంగా స్థిరపడిన ఒక కంపెనీ యజమాని ఉన్నఫలంగా దేశం వదిలివెళ్లిన సంఘటన 15రోజుల తర్వాత వెలుగులోకి వచ్చింది. జిల్లాలోని తుగ్గలి మండలంలోని ఒక గ్రామానికి చెందిన డోన్‌లోని ఒక బ్యాంకులో ఉద్యోగం చేస్తూ.. పట్టణంలోని నెహ్రూనగర్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఇటీవలనే రిటైర్ ్ క డా అయ్యారు.. అతని ఇద్దరి కుమారుల్లో ఒకరు అమెరికా సిటిజన్‌షిప్‌ను పొంది అక్కడే ఉద్యోగం చేస్తుండగా..


• వివరాలు 2లో


## రైతులపై నిర్లక్ష వైఖరిని విడనాడాలి

**ప్యాపిలి డిసెంబర్2ప్రభాతవార్త:**

రైతుల సమస్యలు పట్టించు కోకుండ ప్రభుత్వం నిర్లక్ష వైఖరిని అవలంభిస్తోందని మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. ప్యాపిలి మండలంలోని హుసేనాపురం, చంద్రపల్లి, పీఆర్.పల్లి గ్రామాలలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో అరటి, టమాటా, మొక్కజొన్న, ఉల్లి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్యాపిలి మండలంలో గత కొద్దిరోజులుగా అరటి ధర కిలో 50 పైసలకు పడిపోయిందని, దీంతో రైతులు అరటి ని తోటలోనే వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత వైఎస్సార్ సిపి హయాంలో కరోనా, లాక్ డౌన్ వంటి కష్ట కాలాల్లోనూ అరటికి గిట్టుబాటు ధర కల్పించామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అరటి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రపల్లి నుంచి పిఆర్.పల్లె వరకు బుగ్గన పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి వెంకటేశ్వరరెడ్డి, మహేశ్వరరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## కేంద్ర మంత్రి గడ్కరితో.. చర్చించిన మంత్రి టీజి, ఎంపీ బస్తిపాటి



**కర్నూలు డిసెంబర్ 02 ప్రభాతవార్త ప్రతినిధి :**

కర్నూలు టూ బళ్ళారి హైవే ఏర్పాటు పై కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరితో రాష్ట్ర మంత్రి టీజి భరత్ ,కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సుదీర్ఘంగా చర్చించారు.. ఢిల్లీలో ని మంత్రి కార్యాలయంలో ఆయనతో సమావేశమైన వారు కర్నూలు టూ బళ్ళారి కి హైవే ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాలను అనుసందానించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, వాణిజ్యం , పర్యాటకం మరియు ప్రాంతీయ అభివృద్ధి ని సులభతరం చేస్తుందని వివరించి ప్రతిపాదనలు అందజేశారు...ఈ సందర్భంగా మంత్రి టీజి భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ హైవే ఏర్పాటు పై కేంద్ర మంత్రి గడ్కరి సానుకూలంగా స్పందించారని తెలిపారు..

## శ్రీశైల మల్లన్న బంగారు, వెండి ఆస్తులపై ఆందోళన వద్దు



**శ్రీశైలం ప్రాజెక్ట్, డిసెంబర్02, ప్రభాతవార్త :**

అష్టాదశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంగా విరాజుల్లుతున్న శ్రీశైల శ్రీ స్వామి అమ్మవార్ల బంగారు, వెండి,ఆస్తులపై మల్లన్న భక్తులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని శ్రీశైలం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పి. రమేష్ నాయుడు, శ్రీశైల దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు సంయుక్త ప్రకటన ను మంగళవారం నాడు వెల్లడి పరిచారు. శ్రీశైలం దేవస్థానంలో గత ఎన్నో ఏళ్ల నుండి సెక్షన్ (43)రిజిస్టర్ ను మెయింటెనెన్స్ చేయడం జరుగుతుందని, అందులో దేవస్థానం ఆస్తులు,భూములు శ్రీ స్వామి అమ్మవార్ల విలువైన ఆభరణములు వంటి పూర్తి వివరములను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శ్రీ స్వామి అమ్మవార్ల విలువైన బంగారు మరియు వెండి ఆభరణములకు ఇన్స్యూరెన్స్ కూడా చేయించి అవసరం మేరకు కొంత బంగారు బాండ్ల రూపంలో కూడా భద్రపరచడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా శ్రీ స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలకు వినియోగించుటకు ఉభయ ఆలయముల ప్రధాన అర్చకులు వారి ఆధీనంలో ఉన్న బంగారు మరియు వెండి ఆభరణములను తరచూ తనిఖీ చేయుటకు ఆలయ అధికారులతో కూడిన కమిటీని కూడా నియమించడం జరిగిందని తెలిపారు. నమోదు కాబడిన వివరముల ప్రకారం శ్రీ స్వామి అమ్మవార్ల బంగారు, వెండి వస్తువులను నియమిత వ్యవధిలో తనిఖీ చేయుచు ధ్రువీకరించుట జరుగుతుందని పేర్కొన్నారు.

## ఆదోని జిల్లా ఏర్పాటుకు.. బుట్టా రేణుక మద్దతు

**: ఆదోని శిబిరానికి భారీ సంఖ్యలో హాజరు.**

**ఎమ్మిగనూరు. డిసెంబర్ 02 ప్రభాతవార్త:**

రాయలసీమ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలన్న ప్రజల డిమాండ్‌కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుగా వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక మద్దతు తెలిపారు. ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానకి మద్దతుగా మంగళవారం వైయస్సార్సీపి పార్టీ కార్యాలయం నుండి కార్యకర్తలు అభిమానులతో ఆదోనిలో ఏర్పాటు చేసిన శిబిరానికి వెళ్లారు. ఈ శిబిరంలో బుట్టా రేణుక భారీ జనసందోహంతో హాజరైనా వారితో కలసి సంఘీభావం వ్యక్తం చేశారు. ముందుగా ఎమ్మిగనూరులోని వైయస్సార్ విగ్రహానికి పూలదండలు సమర్పించి అనంతరం, శ్రేణులు వాహనాల వరదలా ఆదోనికి బయలుదేరారు. బుట్టా ప్రతుల్ నేతృత్వం వహించిన ఈ ర్యాలీ ఆదోని పట్టణంలో బహుళ క్యాడర్ పాల్గొనటంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శిబిరంలో బుట్టా రేణుక మాట్లాడుతూ రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో అభివృద్ధి అవకాశాలు ఇంకా అనేకం ఉన్నప్పటికీ, పరిపాలనా విభజన లోపంతో ఈ ప్రాంతాలు ఇప్పటికీ వెనుకబడిపోయాయని పేర్కొన్నారు. ఆదోని, మంత్రాలయం, ఆలూరు, ఎమ్మిగనూరు వంటి మండలాలు విస్తారమైన జనాభా కలిగి ఉన్నప్పటికీ, కర్నూలుకు దూరం కారణంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాలు రాష్ట్రంలో అక్షరాస్యతలో అత్యంత వెనుకబడిన మండలాలకు చెందుతాయని, కోసిగి, హోళుగుందా, ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు వంటి ప్రాంతాల్లో చదువు, ఆరోగ్యం, ఉపాధి, వ్యవసాయం, సదుపాయాలు అభివృద్ధి చెందాలంటే పరిపాలనా పునర్వ్యవస్థీకరణ తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు. ఆర్డీఎస్, గుండ్రేవుల, పులికనుమా వంటి ప్రాజెక్టులు సక్రమంగా అమలు చేస్తే సాగునీరు, త్రాగునీరు సమస్యలు గణనీయంగా తగ్గుతాయని వారు పేర్కొన్నారు.



ఆదోని జిల్లాగా ప్రకటించడం అత్యావసరమని నాయకులు భావించారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించాలంటే జిల్లా స్థాయి పరిపాలన అవసరం ఉన్నదని వారు వివరించారు. ప్రజల దీర్ఘకాలిక కోరికను, ప్రాంత అభివృద్ధి అవసరాన్ని, వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తక్షణమే తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టిప్పరు టూవీలర్..ఢీ

**: ఇద్దరు మృతి**

**: ఒకరికి తీవ్రగాయాలు**

**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 2 ప్రభాతవార్త :**

కర్నూలు లో రోడ్డు ప్రమాదం చోటుచేసుకొని ఇద్దరు యువకులు మరణించగా మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. కర్నూలు సంతోష్ నగర్ వద్ద నున్న జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై ముగ్గురు వస్తూ టిప్పర్ ను ఓవర్ టేక్ చేసే సమయంలో ఈప్రమాదం చోటుచేసుకుంది. ఈప్రమాదంలో కోడుమూరు నియోజకవర్గం గూడూరు కు చెందిన చంద్రశేఖర్ (31) నవీన్(32) అక్కడికక్కడే మృతి చెందగా సుమన్(32) తీవ్ర గాయాలు అయ్యాయి. సుమన్ ను చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి ట్రాఫిక్ పోలీసులు, నాలుగో పట్టణ పోలీసులు వెంటనే చేరుకోని సహాయక చర్యలు చేపట్టారు. ఈప్రమాదం సందర్భంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.



## బూత్ స్థాయిలో.. ఖచ్చితమైన ఎస్ఐఆర్

**: త్వరితగతిన ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలి ..**

**: కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు డిసెంబర్ 02 ప్రభాతవార్త ప్రతినిధి :**

కర్నూలు నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌ను బూత్ స్థాయిలో ఖచ్చితంగా, ఎలాంటి తప్పుల్లేకుండా పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అసిస్టెంట్ ఆర్వోలతో కలిసి బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను బూత్ స్థాయిలో అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ప్రతి ఓటర్ వివరాలు, చిరునామా ధృవీకరణ, కుటుంబ సభ్యుల సమాచారం అన్నీ బూత్ యాప్‌లో తప్పనిసరిగా, ఖచ్చితంగా నమోదు కావాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో నిర్లక్ష్యం జరిగితే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,74,743 మంది ఓటర్లలో 29,946 మంది మాత్రమే బిఎల్‌వోలు మ్యాపింగ్ చేశారని, 7,716 మంది ప్రోజనీ నమోదు చేసినట్లు ఆర్వో వివరించారు. మొత్తం మ్యాపింగ్ శాతం 13.76 మాత్రమే ఉండటంతో దీన్ని అత్యవసరంగా పెంచి ప్రతీ బూత్‌లో 100 మ్యాపింగ్ సాధించాలని సూచించారు. ఎస్ఐఆర్ ఖచ్చితత్వం ఎన్నికల పారదర్శకతకు పునాదిగా పనిచేస్తుందని ఆర్వో పేర్కొన్నారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంకు అదనంగా ముగ్గురు అదనపు ఏఈఆర్వోలను జిల్లా కలెక్టర్ నియమించారని, ఆర్.జి.వి.కృష్ణ (అదనపు కమిషనర్), కె.వి.సతీష్ కుమార్ రెడ్డి (డిప్యూటీ కమిషనర్), పి.వి.శేష సాయీ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) ముగ్గురు అదనపు ఏఈఆర్వోలు బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ పనితీరును రోజువారీగా టీసీ లేదా ప్రత్యేక సమావేశాల ద్వారా సమీక్షించాలని సూచించారు.ప్రతి అదనపు ఏఈఆర్వోకి కేటాయించిన బీఎల్‌వోలపై రోజువారీ పర్యవేక్షణ చేయాలని, ప్రతి బీఎల్‌వో సూపర్వైజర్ తన పరిధిలోని బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి నిజంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేస్తున్నారు కాదా అన్నది నేరుగా పరిశీలించాలని ఆర్వో ఆదేశించారు. సమావేశంలో తహసిల్దార్ రవికుమార్, అదనపు ఏఈఆర్వోలు ఆర్.జి.వి.కృష్ణ, కె.వి.సతీష్ కుమార్ రెడ్డి, పి.వి.శేష సాయీ, ఉప తహసిల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు అటవీశాఖ డివిజన్‌లో.. టైగర్‌సెన్సస్‌లో అధికారులు

**: ఆత్మకూరు వన్యప్రాని డివిజన్‌లో పెద్దపులి ఫగ్‌మార్క్, ట్రాప్‌కెమెరాలు ఏర్పాటు**

**ఆత్మకూరు,డిసెంబర్02,ప్రభాతవార్త:**

ఎన్ఎస్‌టిఆర్ పరిధిలో డిసెంబర్ 1వతేది నుంచి ఆల్ ఇండియా టైగర్ సెన్సెస్ సందర్భంగా మంగళవారం ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని డిప్యూటి డైరెక్టర్ అప్పావో విఘ్నేష్ పర్యవేక్షణలో శాఖహార, మాంసహార జంతువుల లెక్కింపులో భాగంగా అటవీశాఖ సిబ్బంది ఆత్మకూరు, నాగూలూటి, బైర్లూటి, శ్రీశైలం, వెలుగోడు రేంజ్‌ల పరిధిలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి పెద్దపులి పాద ముద్రికలు వివిధ రకాల వన్యప్రానుల పెంటికలు, చిరుతపులులు ట్రాప్ కెమెరాకు చిక్కినవి గణంకాలు కొనసాగిస్తున్నారు. మొదటి రోజు అటవీక్షేత్ర సిబ్బంది పలు ట్రయిల్ మార్గాలో మొత్తం 173కిలో మీటర్లను కవర్ చేస్తూ కీలక పర్యావరణ సూచకాలను నమోదు చేశారు. 2వరోజు 178కిలోమీటర్ల ట్రయిల్ మార్గాలను సర్వే చేశారు. బైర్లూటి రేంజ్‌లో ఒక చిరుతను ప్రత్యేక్షంగా గమనించడం విశేషం. ఆరోగ్యకరమైన మాంసాహర జాతుల ఉనికిని మరింత బలపరుస్తోంది. వన్యజీవుల దోరణులను అర్థం చేసుకోవడం లో, సంరక్షణ చర్యలను బలోపేతం చేయడంలో నాగార్జునసాగర్ – శ్రీశైలం టైగర్ రిజర్వ్ నిర్వహణ వ్యూహాలను మరింత మెరుగుపరచడంలో కీలక పాత్ర పోసిస్తుంది.



## సమస్యలపరిష్కారమే మా ధ్యేయం : మంత్రి బిసి




**నంద్యాల, డిశంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి**

ప్రజల వినతుల స్వీకరించడానికి ప్రత్యేక సమయం కాకపోయిన ఎప్పుడు పడితే అప్పుడు అంటే రాత్రి, పగలు, ఉదయం, సాయంత్రము అనే తేడా లేకుండా క్యాంపుల కార్యాలయంలో ఉంటే చాలు అక్కడ ఎంత మంది ఉన్న వారికి సమస్యలను వింటు వారి సేవలో మంత్రి బిసి జనార్దనరెడ్డి తరిస్తున్నారు. మంగళవారము జిల్లా కేంద్రములో ఎంతో ముఖ్యమైన సమావేశం ఉన్న కూడా ఉదయము 6గంటలకే దాదాపు 100మంది ప్రజలు దరఖాస్తులు చేతపట్టుకుని కనిపించడముతో వారిని అప్యాయంగా దగ్గరుకు పిలుచుకుని వారి సమస్యలను విని వెంటనే అయా అదికారులకు ఫోన్ చేసి పరిస్కారము చూపించారు. న్యాయ బద్దమైన సమస్యలైతే వెంటనే స్పందిస్తు వారిసేవలో తరిస్తున్నారు. అలశ్యము అయ్యే సమస్యలకు కొంత గ్యాప్ ఇస్తు వాటిని విచారించి పరిస్కారముచూపుతున్నారు.




# డోన్..లూటీ..!

**(మొదటి పేజీ తరువాయి) :** సిటిజన్‌షిప్‌ను పొంది అక్కడే ఉద్యోగం చేస్తుండగా మరో కుమారుడు బెంగుళూరులో గత 15ఏళ్ళక్రితం రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రారంభించి బాగా రాణించారు. దీంతో బెంగుళూరును కేంద్రంగా చేసుకుని అనంతపురం, కర్నూలులోనూ తమ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబందించి సబ్ ఆఫీస్‌లనుకూడా గత 5ఏళ్ళ క్రితం ప్రారంభించి ఇక్కడి కష్టమర్లకు కూడా వారి రియల్ కంపెనీ చేరువైంది. అంచెలంచెలుగా ఎదుగుతూ ఆర్థికంగా స్థిరపడ్డంతో రియల్ వ్యాపారాన్ని మరింతగా విస్తరించేందుకోసం డోన్ పట్టణంలోని పరిచయస్థులదగ్గరినుంచి తండ్రితోపాటు, కుమారుడుకూడా పెద్దమొత్తంలో అప్పులు తీసుకున్నారు. కొందరికి వ్యాపారంలో భాగంగా కూడా పెట్టుబడులు పెట్టారు. మరికొందరు నెల, ఆరునెలలు, ఏడాది వడ్డీకి పెద్దమొత్తంలో అప్పులు ఇచ్చారు. డోన్ పట్టణంతో పాటు అనంతపురం, కర్నూలు, బెంగుళూరు నగరాలతోపాటు విజయవాడ నగరాల్లోని ప్రముఖులనుంచికూడా కోట్లాది రూపాయలు సేకరించారు. వడ్డీకూడా సక్రమంగానే చెల్లిస్తుం డటంతో అప్పును ఇచ్చేందుకు ఎవ్వరూ నిరాకరించ కపోగా మరికొంత డబ్బుకూడా సులువుగానే ఆయన సేకరించారు. కర్నూలు, డోన్ పట్టణాల్లో ప్రధానంగా ప్రముఖులైన వ్యక్తులవద్దనే ఒక్కొక్కరి నుంచి రూ 50లక్షలు మొదలుకుని రూ.13కోట్ల దాకా అప్పును చేసాడు.

**125కోట్ల ఆస్థులు...270కోట్ల అప్పులు**

ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు రియల్ కంపెనీ పేరుపై బెంగుళూరు, అనంతపురంలో 125 కోట్ల రూపాయలమేరకు ఆస్థులున్నట్లు వారికి సంబందించిన కంపెనీ మేనేజరు బాదితులుతో తెలియజేస్తున్న సమాచారం. రూ.270కోట్లమేరకు అప్పులున్నట్లు కూడా వారి ద్వారా తెలిసింది. ముఖ్యంగా ప్రముఖ టిడిపి, వైకాపా నాయకులతోపాటు ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, ప్రముఖంగా డాక్టర్లుతోపాటు ప్రముఖ వ్యాపారస్తులుకూడా ఈయనకు వడ్డీకి ఇచ్చినట్లు సమాచారం. రియల్ ఎస్టేట్ రంగం కుదేలవడంతో చేసిన అప్పులకు వడ్డీలను చెల్లించలేని పరిస్థితుల్లో సతమతమవుతూ గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నప్పటికి చివరినెల అక్టోబర్ వరకు కూడా ఎవ్వరికీ బ్యాలెన్స్‌లేకుండా వడ్డీనికూడా చెల్లించారని తెలిసింది. అయితే ఒకే కుటుంబానికి చెందిన రూ.13కోట్ల ఇచ్చినవారు వారికిచ్చిన డాక్యుమెంట్‌ను వెరిఫికేషన్ చేసుకునే సమక్షంలో అనుమానం రావడంతో వారి డబ్బును చెల్లించేందుకు రియల్ వ్యాపారిపై వత్తిడి పెంచడం, విషయం తెలిసి అందరూకూడా తమ డబ్బు చెల్లిం చాలని ప్రెషర్ చేయడంతో చేసేదేమిలేక ఉన్న ఫలంగా విదేశాల్లోవున్న తన భార్య పిల్లలను చూసేందుకని అప్ అండ్ డౌన్ ఫ్లైట్ టిక్కెట్లను బుక్ చేసుకుని నవంబరు 18వతేదీన అమెరికా వెళ్లి పోయారు. అక్కడికి వెళ్లిన తర్వాత వారి మొబైల్ నెంబర్, అమెరికా ఇంటి నెంబర్, వాట్సప్ నెంబర్ అన్నీకూడా పనిచేయకుండా చేయడంతో పాటు రిటర్న్ బుక్‌చేసుకున్న డిసెంబర్ 1వతేదీన తిరుగు ఫ్లైట్‌లో ఆయన రాకపోవడంతో బాదితులంతా ఇక దేశంవిడిచి వెళ్లినట్లుగా నిర్ధారించుకున్నారు.

**ఆయనకు చాలా దేశాల్లోనూ వీసా....**

ఒక్క అమెరికా దేశంతోపాటు లండన్, దుబాయ్, పిలెప్పెన్‌స, జర్మనీ, ఫ్రాన్స్ తదితర దేశాలకు సంబందించిన వీసాలుకూడా ఉన్నట్లు సన్నిహితుల ద్వారా తెలిసింది. ఈ విదమైన వీసాతో దేశం వదిలి వెళ్లిన వారు 5నెలల 23 రోజులు మాత్రమే అక్కడ వుండానికి వీలుంటుందని, రెండు రోజుల ముందు ఆ దేశాన్ని వదిలి వెళ్లాలని అయితే ఈయనకు చాలా దేశాల వీసాలు ఉన్న కారణంగా ఆరునెలలు పూర్తయ్యేసమాయానికి ఏదో ఒక దేశానికివెళ్లి తిరిగి వస్తే మరో ఆరు నెలలు ఆ దేశం లోనే వుండవచ్చన్న నిబందనలున్నట్లు ఈ ప్రకారం ఆయన భారతదేశానికి రాకుండానే దాదాపు 10 సంవత్సరాలవరకు సునాయసంగా విదేశాల్లోనే జీవించ వచ్చని అప్పటిలోగా అమెరికా సిటిజన్ షిప్‌ను పొందితే ఇక జీవితాంతం అక్కడే వుండ వచ్చన్న విషయం తెలిసి ఇక్కడ కోట్లాది రూపా యలు ఇచ్చిన బాదితులు బయటకు చెప్పుకోలేక, చెప్పుకున్నా న్యాయం జరిగే పరిస్థితి లేకపోవడంతో మిన్నకుండిపోక తప్పడం లేదు.

**హెడ్ ఆఫీస్ బెంగుళూర్...**
**సబ్ ఆఫీస్ అనంత, కర్నూలు:**

గత 15ఏళ్ళ క్రితం బెంగుళూరు హెడ్ ఆఫీస్‌గా రియల్‌కంపెనీని ప్రారంభించి అనతికాలంలోనే అప్రతిహతంగా రియల్ ఎస్టేట్ రంగం పరుగులు పెట్టడంతో అనంతపురం, కర్నూలు నగరాల్లోనూ సబ్ ఆఫీస్‌లను ఏర్పాటుచేసి అక్కడ తన కంపెనీ ప్రతినిధులను నియమించి వ్యాపారాన్ని కొనసాగిం చారు. ఖరీదైన కార్లతో లబ్దిదారులను తీసుకెళ్లి వెంచర్‌లను బెంగుళూరు, అనంతపురంలో చూపించేవారు. వారికి అవసరమైన అన్ని సౌక ర్యాలను అందించేవారు. ఇటీవల ఏకంగా 25 కుటుంబాలతో కలిపి ఒక ప్యాకేజీకింద ఫ్లైట్‌ను బుక్ చేసి ఒక ట్రిప్‌నుకూడా ఏర్పాటుచేసినట్లు తెలిసింది. తమ కళ్లెదుట జరుగుతున్న వ్యాపారాన్ని చూసి అప్పుదారులు చాలా సులువుగానే ఒకర్నిచూసి మరొకరు డబ్బును ఇచ్చారు. మొదట 3రూ వడ్డీకి ప్రారంభమై తర్వాత అది కాస్త రూ.2వరకు కూడా వచ్చిందని తెలిసింది. అయితే వడ్డీ చెల్లించడంలో మాత్రం చాలా కరెక్ట్ అని బాదితులే తెలిపారు.

**ఒకే నెలలో ఖరీదైన కార్లన్నీ విక్రయం:**

తన తండ్రి బర్త్‌డేకు గిఫ్ట్‌గా ఇటీవలే తార్ జీపును బెంగుళూరునుంచి తీసుకవచ్చి కొడుకు ఇచ్చినట్లు సమాచారం. అయితే అప్పటికే ఆయనకు క్రేటా వాహనం వుండటం, కుమారుడికి రెండు రేంజ్ రోవర్లతోపాటు ఆడి తదితర దాదాపు 7 ఖరీదైన కార్లు వున్నట్లు కార్లన్నింటినికూడా కేవలం ఒకే నెల రోజుల వ్యవదిలో అనుమానం రాకుండా అన్నింటిని విక్రయించి కొంతమందికి స్థానికంగా ఉన్నవారికి సెటిల్ చేయడంతో నమ్మకం మరింతగా బలపడినట్లు తెలిసింది. బెంగుళూరులో ఇల్లు బార్యపేరుతోనూ మిగతా వెంచర్లు అన్ని కంపెనీ పేర్లపై ఉన్నట్లు సమాచారం. రియల్ కంపెనీ యజ మాని ఒక విదంగా అంచెలంచెలుగా వ్యాపారంతో ఎదగ్గా తన తండ్రి మాత్రం డోన్‌లో జల్సా చేసే వాడన్న విమర్శలు వస్తున్నాయి. ఖరీదైన 15వేల లిక్కర్ బాటిల్‌ను కేవలం కంపెనీకోసం ఇతరుల వద్దకు వెళ్లి ఖర్చు పెట్టేవాడని చెప్తున్నారు. తండ్రి ఇక్కడ రెంటెండ్ ఇంటిలో ఖరీదైన ఫర్నిచర్ మద్య విలాసవంతమైన జీవితం గడుపుతుండేవారని పట్టణ వాసులు చెప్తున్నారు.

**రియల్ రంగం కుంగిపోవడమే కారణమా....?**

కంపెనీ మేనేజర్లు చెప్తున్న ప్రకారం రూ.125కోట్ల ఆస్థులు, 270కోట్ల అప్పులున్నాయని అంటు న్నారు. దీన్నిబట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుని వుంటే ఈ పరిస్థితి దాపురించేది కాదన్న అభిప్రాయాన్ని కూడా వ్యక్తంచేస్తున్నారు. ఎందు కంటే వ్యాపారం పుంచుకుంటే భూమి విలువ 125కోట్లనుంచి పెరిగే అవకాశం వుండేది. అయితే పూర్తిగా రియల్ రంగం చచ్చిపోవడం వ్యాపారం కోసం తీసుకున్న కోటానుకోట్లకు వడ్డీలు చెల్లిం చడంలో వత్తిడి పెరగడంతో ఇక చేసేదేమీలేక దేశం విడిచి పారిపోయే పరిస్థితి వచ్చినట్లు సన్నిహితులు చెప్తున్నారు. ఏది ఏమైనప్పటికి రియల్టర్‌తో డోన్‌లోని సన్నిహితులు, పట్టణంలోని ఎస్‌కెపి హైస్కూల్‌లో చదివిన వ్యాపారి క్లాస్‌మేట్స్, ఫ్రెండ్స్ మాత్రం ఆయన చేసిన పనికి విస్తూపోతూ చర్చించుకుంటున్నారు. రియల్‌ఎస్టేట్ రంగం వ్యాపారులు దేశం విడిచి వెళ్లే పరిస్థితులను సైతం కల్పిస్తుండగా వారికి రుణాలను ఇచ్చిన అప్పు దారులు మాత్రం కోటానుకోట్లు మరో విదంగా నష్టపోతూ కుంగిపోతున్నారు.

**ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందా....?**

మరి దేశం విడిచివెళ్లిన ఆర్థిక నేరస్తుడిని తిరిగి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అన్నది సందేహంగానే చెప్తున్నారు. కారణం చాలా దేశాలు వుండటంతోపాటు ఇక్కడ నష్టపోయిన బాదితులు ముందుకువచ్చి ఆ స్థాయి లో అమెరికా తదితర దేశాల ఎంబసీలతో రాయ బారం చేసి సమస్యను కొలిక్కి తీసుకరావడం అన్నది కానిపని. కావున కోట్ల రూపాయలు ఇచ్చిన బాదితుల సొమ్మంతాకూడా గంగలో కలిసినట్టే కాని కంపెనీ పేరుతో వున్న ఆస్థిల విక్రయంలో కొంత లో కొంత ఉపశమనం కలిగే అవకాశం ఉన్నట్లు కంపెనీలో బాగస్వామిగా వున్న మరో వ్యక్తి బాదితులకు తెలియజేసినట్లు సమాచారం.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో నిలిచి పోయిన అభివృద్ధి పనులు

**నందికొట్కూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త:**



మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిధులు వచ్చిన అభివృద్ధి పనులు నిలిచి పోయాయని, మున్సిపల్ అధికారులు రాజకీయం చేయాలను కుంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి రాజకీయం నేరుగా చేయ వచ్చునని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకం రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతు పట్టణంలోని మారుతినగర్, హాజీనగర్, జర్నలిస్టు కాలనీలో బడుగు బలహీన వర్గాల కొరకు కమ్యూనిటీ భవనం నిర్మించేందుకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి ఎం.పి. నిధులు రూ.10 లక్షలు మంజూరు చేసి స్థలం కేటాయించాలని మున్సిపల్ అధికారులకు 09.09,25న ఉత్తర్వులను పంపారు. అయితే మున్సిపల్ అధికారులైన కమీషనర్, టి.పి.వో. డిఈఈ ఆ ఉత్తర్వులను మూలనపడేసి దాదాపు 4 నెలల అనంతరం పట్టణంలో భవనం నిర్మించేందుకు స్థలం లేదని పాలకవర్గానికి సైతం తెలుపకుండా జిల్లా కేంద్రానికి పంపడం దారుణమని, ఎవరి ప్రోద్భలంతో పంపారు. రాజకీయాలు చేయాలనుకుంటే నేరుగా చేయవచ్చునని ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను అడడ్డుకోవం మంచిది కాదన్నారు. గతంలో హెల్త్ కమ్యూనిటీ కేంద్రాల ఏర్పాటు చేసేందుకు సంఘయ్యపేట, సుబ్బారావుపేట, విద్యానగర్‌లో స్థలాలు చూడాలని తెలిపిన ఇలానే చేశారని పట్టణంలో చాలచోట్ల మున్సిపాల్టి స్థలాలు ఉన్నాయని అధికారులు ఎందుకు లేవంటున్నారో వారికి తెలియాలన్నారు. మున్సిపల్ కార్యాలయానికి సంభంధించిన ట్రాక్టర్‌కు ఒక టైరు పగిలి పోతే మొత్తం ట్రాక్టరనే పక్కన పెట్టి దాదాపు 5 నెలలుగా నెలకు రూ.35 వేలు అద్దె చెలిస్తూన్నారని, రూ.10 వేలు ఖర్చు పెడితే మున్సిపల్ కార్యాలయ ట్రాక్టర్ పని చేస్తుందని అయితే దానికి ఉన్న బ్యాటరీని సైతం అద్దె ట్రాక్టర్‌కు తరలించారన్నారు. గత నాలుగు నెలలుగా దినసరి వేతన కార్మికులకు వేతనాలు ఇవ్వడంలేదని మున్సిపాల్టి నిధులు ఎక్కడికి పోతున్నయో అధికారులకే తెలుసునని ఆయన ఎద్దేవ చేశారు. ఎం.పి. బైరెడ్డి శబరి నందికొట్కూరు మున్సిపాల్టిని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చిన అధికారుల అత్యుత్సాహంతో చేస్తున్న రాజకీయంతో నిధులు వెనక్కి పోతున్నాయని ఆయన ఆరోపించారు. భవిషత్తులో ఇలాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంతే ప్రజలే వచ్చి ధర్నాలు చేస్తారని ఆయన తెలిపారు. కౌన్సిలర్లు చాంద్‌బాష, లాలు ప్రసాద్, టిడిపి నాయకులు చింతా సత్యనారాయణ పాల్గొన్నారు.

## మాధురిబాయి అంత్యక్రియల్లో ఎస్సీ కమిషన చైర్మన్





**బేతరంచెర్ల, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర సీనియర్ ఐఏఎస్ అధికారి చిన్నరాముడు కుతూరు ఎన్ మాధురి బాయి అంత్యక్రియల్లో ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహార్ పాల్గొన్నారు. నవంబరు 30 గుంటూరు జిల్లా తాడిపల్లిలో మాధురి బాయి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈనేపథ్యంలో మార్చి 7న బేతంచెర్ల సబ్ రిజిష్టర్ నందు బుగ్గానిపల్లె తాండకు చెందిన రాజేష్ నాయుడు మాధురి బాయి కులాంతర వివాహం చేసుకున్నారు. అనంతరం గడిచిన మూడు నెలల తరువాత తల్లిదం డ్రులు పోలీసుల ద్వారా మాధురిబాయిని తమ ఇంటికి తీసుకెళ్లారు. ఈనేపథ్యంలో 30వ తేది ఆత్మహత్య చేసుకుందన్న వార్త సంచలనం రేపింది. ఓ పక్క మాధురి బాయి తల్లిదండ్రులు అదనపు వరకట్నం కోసం అల్లుడు వేధించడం వల్లే తమ కూతురిని పుట్టింటికి తీసుకెళ్లామని తల్లిదండ్రులు అరోపిసు ్తండగా భర్త రాజేష్ నాయుడు మరో వివాహం చేసేందుకు తల్లిదండ్రులు వేధించడంతో పాటు హత్య చేశారని ఆరోపించారు. ఈనేపథ్యంలో ఈసంఘటన సంచలనంగా మారింది. ఎట్టకేలకు మాధురిబాయి స్వగ్రామమైన బుగ్గానిపల్లె తాండకు ఈనెల 1న రాత్రి పొద్దుపోయాక మృతదేహం చేరింది. డోన్ డిఎస్పీ శ్రీనివాసులు, సిఐ వెంకటేశ్వర్‌రావులతో పాటు పోలీస్ పహారలో జరిగిన అంత్యక్రియలకు ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహార్ హాజరయి మాధురిబాయి తండ్రి చిన్నరాముడితో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**కొత్తపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ ్యం బాగుంటుందని ఎంపీడివో మేరి సూచించారు. ఆమె మంగళవారం మండగల పరిధిలోని నందికుంట గ్రామాన్ని సందర్శించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంటితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచు కుంటే అనారోగ్యాల భారీనపడకుండా ఉంటారన్నారు. చలికాలం వస్తుంది కాబట్టి కాచిన నీటిని తాగాలన్నారు. దోమలవ్యాప్తి చెందకుండా ఉండాలంటే ఇంటిపరిసరాల్లో మురికికుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు పరిశుభ్రతపై సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలనకు యువత కృషిచేయాలి



**కర్నూలు విద్య, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ఎయిడ్స్ నియంత్రణకు ప్రతిఒక్కరు కృషిచేసి దాన్ని అరికట్టాలని కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఐసిటిసి జనరల్ కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. మంగళవారం క్లస్టర్ యూనివర్శిటి ఆధ్వర ్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత ్సవం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ఎయిడ్ ్స వ్యాధి విద్యావంతులకు రావడం అందోళన కలిగించే విషయమన్నారు. కలిసి మెలసి తిరగడం వల్ల కలిసి ఉండడం వల్ల ఎయిడ్స్ వ్యాధి రాదని తేల్చిచెప్పారు. ఎయిడ్స్ ఒకరికి వేసిన సిరంజి మరోకరికి వేస్తే దాని ద్వారా కలుషిత రక్తం ద్వారా ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుందనా ్నరు. క్లబ్ కో ఆర్డినేటర్ డా.యల్లా కృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు తమవంతు కృషిచేస్తామన్నారు. ప్రాజెక్టు మేనేజరు విజయ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ యూనివర్శిటి ఎగ్జామినేషన్స్ డీన్ డా.నాగరాజు శెట్టి, సిల్వాజుబ్లి కళాశాల అధ్యాపకులు డా.విమల రోదె, డా.సవితాదేవి, డా.నాగ అరుణ్ పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న లారీ



**మహానంది, డిసెంబరు 2, ప్రభాతవార్త:** మహానంది మండల పరిధిలోని బోయలకుంట్ల మెట్ట వద్ద బైకును లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు గాయపడినట్లు స్థానికులు పేర్కొన్నారు. మంగళవారం గాజులపల్లె గ్రామానికి చెందిన మేదరి వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి నంద్యాలకు వెళ్తుండగా వెనుకవైపు నుండి ఏపీ29యు4589 నంబరు గల లారీ ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వ్యక్తిని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త చిన్న లక్ష్మన్న మృతి



**పాములపాడు, డిసెంబరు 2, ప్రభాతవార్త:** పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో టీడీపీ కార్యకర్త చిన్న లక్ష్మన్న (70) అనారోగ్యంతో మృతిచెందాడు. గ్రామ మాజీ సర ్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థికసాయం అందించి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. విషయం తెలుసుకున్న సింగపూరు తెలుగు సమాజం ఉపాధ్యక్షులు టేకూరి నాగేశ్వర్‌రావు కటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. బి వినయ్‌కుమార్, సుబ్బరావు, జీవన్న, సుబ్బరాయుడు, యల్లా సుబ్బడులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం భద్రత ప్రమాణాలు పాటించాలి



**ఆళ్లగడ్డ, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల బస్సు డ్రైవర్లు విద్యార్థుల భవిష్యత్తు కోసం భద్రత ప్రమాణాలు పాటించాలని అట్లు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టరు రవిశంకర్ తెలిపారు. మంగళవారం స్థానిక మార్కెట్‌యార్డులో ప్రైవేట్‌స్కూల్స్ కళాశాలల బస్సుల్లో విద్యార్థుల భద్రతపై తనిఖీచేసి, డ్రైవర్లకు, క్లీనర్‌లకు సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివాహనానికి అత్యవసర ద్వారం వద్ద ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. హ్యాండ్ బ్రేక్ సాధారణ బ్రేకులలో ఏవైనా లోపాలుంటే సరిచేసుకోవాలని సూచించారు. బస్సుల్లో అప్పర్ ఇండికేటర్ లైట్లు ఉండాలని, డ్రైవర్‌విధి నిర్వహణలో మద్యం తాగి డ్రైవింగ్‌చేయరాదని, డ్రైవింగ్ చేస్తు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ బస్సు నడపడం సరికాదన్నారు. డ్రైవర్లు ఏవరైనా అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిబస్సులో డ్రైవర్‌తో పాటు క్లినర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం భద్రత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయే తెలిపారు.

## డిసెంబరు 11న ఏఐటియుసి మండల మహాసభను విజయవంతం చేయండి

**కొలిమిగుండ్ల, డిసెంబరు 2, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను ఏఐటియుసి మండల అధ్యక్షుడు మహేష్ మంగళవారం ఆశా డే సందర ్భంగా ఆశా వర్కర్లను కలిసి వారి సమస్యలను, జీతభత్యాలను, ఫీల్డ్‌లోఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత ్వ విధానంలో ఉన్న లోపాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తలు అనేక సేవలు అందిస్తున్నప్పటికి తమకు ఎదురవుతున్న అన్యాయాలు, పెండింగ్ జీతభత్యాలు మొదలైన అంశాలను ఆశా వర్కర్లు ఆయన దృష్టికి తెచ్చారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామీణ ఆరోగ్య రంగానికి వెన్నముక లాంటివారని వారు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ఏఐటియుసి బలంగా తీసుకొని ప్రభుత్వస్థాయిలో అధికారులకు వినిపిస్తాం,వారి హక్కుల కొరకు పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. డిసెంబరు 11న జరిగే ఏఐటియుసి మండల మహాసభను విజయవంతం చేయాలని అన్నిరంగాలకు చెందిన కార్మికులు ఆశా కార్యకర్తలకు, గని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈమహాసభలో ఆశా కార్యకర్తల సమస్యలపై ప్రత్యేక తీర్మానాలు అమోదించే అవకాశం ఉందని ప్రతిఒక్కరు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## కాశీరెడ్డినాయన 30వ ఆరాధనోత్సవానికి తరలిరండి

**రుద్రవరం, డిసెంబరు 2, ప్రభాతవార్త:**

మండల కేంద్రం నల్లమల అటవీతీర ప్రాంతంలో ప్రకృతి అందాల మధ్య పచ్చని కొండల మధ్యన అందమైన ఆహ్లాదకరమైన చూడచక్కని పంటపొలాల మధ్యలో వెలసిన శ్రీగుట్టకొండ లక్ష్మీనరసింహాస్వామి ఆలయ సన్నిధిలో వెలసిన శ్రీఅవధూత కాశీరెడ్డి నాయన 30వ ఆరాధన మహోత ్సవ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలిరావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. మంగళవారం ఆలయ నిర్వాహకులు, అధ్యక్షులు బుబ్బ చ ంద్రశేఖర్‌రావు శెట్టి, నల్లగట్ల వెంకటసత్యనారాయణ, నల్లగట్ల వెంకటేశ్వర్లు, గెలివి రంగనాయకులు శెట్టి, నల్లగట్ల వెంకటసుబ్బ నర్సయ్య, వంకదార శ్రీనివాసులు, కేసి నరసింహులు, నల్లగట్ల లక్ష్మీనారాయణ, ఆళ్లగడ్డ పసుపుల వీరయ్యలు కోరారు. ఈనెల 4-12-2025 గురువారం ఉదయం మార్గశిర శుద్దపౌర్ణమి, లక్ష్యపార్థివ లింగార్చన, ఉదయం గణపతిపూజ, పుణ్యాహావచనం, కలశస్థాపన లక్ష్మీనరసింహాస్వామివారికి అవధూత కాశీనాయనకు విశేష అలంకరణ, పుట్టమన్నుకి పంచసూక్తులతో జలాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించబడునన్నారు. అనంతరం లక్ష్మీగణపతిహోమం, సుదర్శనహోమం, గురు హోమం, నవగ్రహాహోమం, అవాహిత హోమం, మహాపూర్ణహుతి, మంగళహారతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమానికి భక్తాదులు వచ్చి కార్యక్రమాని ్న విజయవంతం చేయాలన్నారు.

## మార్చిలోపు పూర్తికాని గృహానిర్మాణాలు పూర్తిచేయాలి

**వెల్దుర్తి, డిసెంబర్2, ప్రభాతవార్త**




మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో పూర్తికాని గృహానిర్మాణాలను పూర్తిచేయాలని హౌసింగ్ పిడి చిరంజీవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో 3వ సచివాలయం పరిధిలో ఉన్న లబ్దిదారుల ఇంటికి మంగళవారం మండల అధికారులతో కలిసి వెళ్లిన పిడి గృహానిర్మాణాలను పరిశీలించారు. లబ్దిదారులతో ఆయన మాట్లాడుతూ 2026 మార్చిలోపు పెండింగ్‌లో ఉన్న గృహాలన్నీ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంచార్జ్ ఎంపిడిఓ లలిత, ఇంచార్జ్ హౌసింగ్ ఏఇ బాల క్రిష్ణ, వర్క్ఇన్‌స్పెక్టర్ గిడ్డప్ప పాల్గొన్నారు.

## డివిజన్‌స్థాయి ఎంపికకు పోటీలు



**రుద్రవరం, డిసెంబరు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో జిల్లాస్థాయి ఎంపికకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు క్రికెట్ మరియు త్రోబాల్ ఎంపిక పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో వీరరాఘవయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలస్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్ ఎంపిక పోటీలు నిర్వహించామన్నారు. ఈపోటీల్లో క్రికెట్‌కు 32 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా 16 మంది ఉపాధ్యాయులను డివిజన్‌స్థాయికి ఎంపికచేయడం జరిగిందన్నారు. త్రోబాల్‌కు 20 ఉపాధ్యాయునిలు పాల్గొనగా 12 మందిని డివిజన్‌స్థాయికి ఎంపికచేయడం జరిగిందన్నారు. క్రికెట్, త్రోబాల్ క్రీడలకు సంబంధించి డివిజన్‌స్థాయికి ఎంపిక కాబడిన ఉపాధ్యాయులను ఈనెల 13, 14 తేదిల్లో నిర్వహించబడే పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈపోటీల నిర్వహణ కార్య క్రమంలో ఎంఈవో-2 లక్ష్మీ, ప్రధానోపాధ్యాయుడు, వెంకటరమణ, అయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## బీఎల్‌వోలు అందుబాటులో ఉండాలి



**హొలహర్వి, డిసెంబరు02, ప్రభాతవార్త;** ఆయా గ్రామాల్లో బీఎల్‌వోలు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయా గ్రామాల బీఎల్‌వోలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఆయా గ్రామాల పోలింగ్ కేంద్రాల బూత్ లెవెల్ అధికారులు వారి పరిధిలో ఉండే ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎవరైనా చనిపోయిన వారిని గుర్తించి కుటుంబ సభ్యుల అనుమతి తీసుకుని చనిపోయిన వారి పేరును ఓటర్ జాబితా నుంచి తొలగించాలని సూచించారు. అలాగే ఓటర్ జాబితాలో ఫోటో, పేర్లు, చిరునామా తప్పులుగా ఉంటే మార్పులు, చేర్పులు చేయాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు పేర్లను ఓటర్ జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్ఐ రాజశేఖర్, ఆయా గ్రామాల వీఆర్వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## తప్పుడు పత్రాలతో ఉద్యోగాలు చేసే వారిని తొలగించాలి



**ఆత్మకూరు, డిసెంబర్02, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో బోగస్ ధృవీకరణ పత్రాలతో ఉద్యోగాలు చేసే వారిని వెంటనే తొలగించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సమావేశంలో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు 2011వ సంవత్సరం తర్వాత ఉద్యోగంలో చేరిన వారు తప్పనిసరిగా టెట్ పాసై ఉండాలని ప్రభుత్వ నోటీఫికేషన్ ప్రకారమే నియమించబడాలి కానీ ఎటువంటి నోటీఫికేషన్ లేకుండా విద్యా అర్హతలు లేనివారు చాలమంది అడ్డదారిలో ముడుపులు చెల్లించి డూప్లికేట్ ఉద్యోగులుగా నేడు పని చేస్తున్నారని, గురుకులాలో ఐటిడిఏ అధికారులు అక్రమ మార్గంలో ఉపాధ్యాయులుగా కొంత మందిని నియమించారన్నారు. వారు పాఠశాలకు ఎగనామం పెట్టి టెట్ కోచింగ్‌లో ఉన్నారని, వారిని వెంటనే గుర్తించి, తొలగించి వారి స్థానంలో అని అర్హతలు కలిగిన వారిని ప్రభుత్వ నోటీఫికేషన్ ప్రకారం ఉపాధ్యాయులుగా నియమించాలని కోరారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మానవ సేవే.. మాధవ సేవ



**హొళగుంద, డిసెంబరు 2, ప్రభాతవార్త;** మానవ సేవే.. మాధవ సేవ అని టీడీపీ సీనియర్ నాయకులు గోవింద్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఎల్లార్తి గ్రామంలో కురువల ఆరాధ్య దైవమైన భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు గోవిందగౌడ్ తనవంతుగా రూ.80 వేలు ఆర్థిక సాయం అందించారు. గోవిందగౌడ్ మాట్లాడుతూ సేవా భావంతో మంచి కార్యానికి సాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. మాదాసి మాదారి కురువ సంఘం నాయకులు గోవింద్‌గౌడ్‌కు శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లార్తి దర్గన్న, గాదిలింగప్ప, మల్లికార్జున, మాజీ మండల కన్వీనర్ పి.వీరన్నగౌడ్, సిబీఎన్ ఆర్మీ మోయిన్, కరువ సామాజికవర్గం తాలూకా నాయకులు పెద్దహ్యాట మల్లయ్య నాయకులు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలంలో I నుండి 5వతరగతి విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పరీక్షలు

**పగిడ్యాల, డిశంబరు 2, ప్రభాతవార్త ;**



పగిడ్యాల మండలంలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఫౌండేషన్ లిట్రసీ ఆన్ న్యూమరసి కార్యక్రమంలో బాగంగా బేస్ లైన్ పరీక్షలు కర్నూలు బి.తాండ్రపాడు ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న యం.శ్రీసాయి అఖల, పి.చందు, ఎస్.సువర్ణలు నిర్వహించారు. పగిడ్యాల జెడ్పీపాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎస్.సువర్ణ,నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు యం.శ్రీసాయి అఖల, ప్రాతకోట జెడ్పీపాఠశాల కాంప్లెక్స్‌పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పి.చందు 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రంపై ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించారు. నవంబరు 24వతేదీ నుండి డిశంబరు 2వతేదీ వరకు మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించారు. ఎంఆర్‌సిలు నాగమధు నాయుడు, మల్లికార్జున, శ్రీనివాసులు నిర్వాహణలో భాగస్వాములు అయ్యారు. ఎంఈఓ -1, పి.సుభాన్, ఎంఈఓ -2,యం.మురళీమోహన్‌రెడ్డి, డైట్ లెక్చరర్స్ వనమరాజు, కృష్ణలు పర్యవేక్షించారు.

## గుంతకల్ కాలేజీ టాపర్‌గా నిలిచిన హోమియోపతి డాక్టర్ శోభారాణి



**హొళగుంద, డిసెంబరు02, ప్రభాతవార్త;** గుంతకల్‌లోని పద్మావతి కాలేజీలో హోమియోపతి డాక్టర్‌గా సీటు సాధించిన డాక్టర్ శోభారాణి ఇటీవల వెలువడిన ఫలితాల్లో 936/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గ నిలిచారు. ఈమె మండలకేంద్రమైన హొళగుందలో జన్మించారు. హొళగుందలోనే ఏడో తరగతి వరకు చదివి, గుంతకల్లులో మిగతా విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్మీడియెట్ గాయత్రీ కాలేజీలో చదివి కళాశాల సెకండ్ టాపర్‌గా నిలిచారు. నీట్ పరీక్షలు రాయగా గుంతకల్ పద్మావతి కాలేజీలో హోమియోపతి డాక్టర్‌గా సీటు రావడంతో అక్కడే చదువుకుంటున్నారు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో 936/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. ఈమె కళాశాలకు టాపర్‌గా నిలవడంతో వారి బంధువులు, అవ్వ ఈరమ్మ, తాత పక్కీరప్ప, మేనత్త సరస్వతి, మేనమామ దుర్గాప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు అక్క మౌనిక, అరుణ, చెల్లి సౌభాగ్యలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాలుష్య నివారణ మనందరి బాధ్యత



**ఆదోనిలీగల్, డిసెంబరు02, ప్రభాతవార్త;** కాలుష్య నివారణ మనందరి బాధ్యత అని ఆదోని పట్టణంలోని సెయింట్ ఆంతోనీ పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ప్రవీణ్, సహాయక గురువు ఫాదర్ విన్సెంట్ పేర్కొన్నారు. జాతీయ కాలుష్య నివారణ దినోత్సవంలో భాగంగా మంగళశారం పాఠశాల విద్యార్థులతో కలిసి పట్టణంలోని క్రాంతినగర్, న్యూగాంధీ నగర్, తిమ్మారెడ్డి బస్టాండు సర్కిల్ మీదుగా అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో వారు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం వల్ల ప్రజలు అనారోగ్యాలబారిన పడతారన్నారు. గాలి కాలుష్య, జల కాలుష్యం ప్రమాదకరమైనదన్నారు. గాలి, నీరు కలుషితగాకుండా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం జి.కేశయ్య, మారెన్న, సిస్టర్ రేణుక, ఉపాధ్యాయులు శామ్యూల్, వరప్రసాద్, నరసన్న, రవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**కర్నూలు విద్య, డిసెంబరు 2, ప్రభాతవార్త:**




యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజాహితానికి తోడ్పడాలని నషాముక్త్ భారత్ అభియాన్ నోడల్ అఫీసర్ క్లస్టర్ యూనివర్శిటి డీన్ డా.అక్తర్ బాను పేర్కొన్నారు. మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ యూనిట్-1కు ముఖ్య అతిథిగా హాజరయిన ఆమె మాట్లాడుతూ మత్తు పదారా ్థల వల్ల యువత జీవితం నాశనం అవుతుందన్నారు. యూనిట్-2 ప్రోగ్రామ్ అఫీసర్ హరిబాబు వెంకన్నబావిలో నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమంలో హెచ్‌ఎం కాశయ్య, ఎంపియూపిహైస్కూల్ నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిపారు. ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్లు జగదీష్, గీతారాణి, ఇర్ఫాన్‌లు పాల్గొని విద్యార్థులకు మార్సల్ ఆర్ట్స్ గురించి అవగాహన కల్పించారు. మధ్యాహ్నం నిర్వహించిన హెల్త్ క్యా ంపులో హేమమాలిని స్థానికులకు దోమతెరలు పంపిణి చేశారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు సాఫ్ట్ స్కిల్స్ అవసరం..

**– బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి – సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ మరియు మాస్టర్ మోటివేటర్ కె.గౌతమి**





**ఆదోనిటౌన్, డిసెంబరు 2, ప్రభాతవార్త;** విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలని సాఫ్ట్ స్కిల్ ట్రైనర్, మాస్టర్ మోటివేటర్ కె.గౌతమి పిలుపునిచ్చారు. మంగళవారం ఆదోని పట్టణంలోని నేషనల్స్ అండ్ జీఎస్ఆర్ స్కూల్ హెడ్ మేడం జి.సత్యశ్రీ, ఇన్‌చార్జి ఎస్.వెంకటేశ్వర్లు, స్టాఫ్ ఖాదర్, విజయ్, స్కూల్ స్టాఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ మరియు మోటివేషన్ తరగతులను ఆమె నిర్వహించారు. సాఫ్ట్ స్కిల్ ట్రైనర్, మాస్టర్ మోటివేటర్ కె.గౌతమి మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ భవిష్యత్‌కై వినూత్నంగా సరికొత్త ఆవిష్కరణలతో సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడేలా విద్యార్థులు వారి లక్ష్యంవైపు అడుగులు వేసేలా అనుకన్న గమ్యాలను అధిరోహించేలా నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడికి గురికాకుండా ఉండడానికి కావాల్సిన జీవిత నైపుణ్యాలను వివరిస్తామన్నారు. విద్యార్థులకు చక్కగా సాఫ్ట్ స్కిల్స్‌ను వివరించారు. విద్యార్థులు ఎన్నో చక్కని విషయాలను నేర్చుకున్నారు. ఆత్మ విశ్వాసం స్వీయ అభివృద్ధి, సాధికారత ప్రక్రియ ద్వారా విద్యార్థులకు, మార్గనిర్దేశం, ఇంటర్ యాక్టివ్ సెషన్‌లో నిజ జీవిత ఉదాహరణలు, ఇంటర్ పర్సనల్ స్కిల్స్ లీడర షిప్ క్వాలిటీస్ పాజిటివ్ యాటిట్యూడ్ తదితర అంశాలపై విశ్లేషణతో విద్యార్థులకు మంచి స్ఫూర్తిని, ఆత్మవిశ్వాసాన్ని నింపాయని హెడ్ మేడమ్ సత్యశ్రీ తెలిపారు. ట్రైనింగ్ సెషన్ చక్కగా సాగిందని, అభినందిస్తూ ఇలాంటి మోటివేషనల్ క్లాసెస్ ద్వారా పిల్లల్లో సరికొత్త ఆలోచనలు వస్తాయన్నారు. సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డయాలసిస్ పేసెంటుకు రూ.10వేలు ఫించన్..



**పగిడ్యాల, డిశంబరు 2, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట గ్రామంలో డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న కోనేటి భూషన్నకు ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద ఫించన్ మంజూరుఅయింది. దీంతో మంగళవారం నడవలేని పరిస్థితిలో ఉన్న కోనేటి భూషన్నకు ఫించన్ రూ. 10,000లు గ్రామ సర్పంచ్ పిట్టల శేషమ్మ అందజేశారు. డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న బాధితుల కుటుంబాల ఆరోగ్యపరిస్థితిని దృష్టిలో వుంచుకుని సిఎం చంద్రబాబు నాయుడు డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న వారి కుటుంబాలకు ఎదోవిధంగా భరోసా ఇచ్చేందుకు ఎన్‌టిఆర్ భరోసా కింద రూ. 10,000లు ఫించన్ గతంలో కన్నా పెంచిన గణత కూటమి ప్రభుత్వానికి దక్కిందనీ సర్పంచ్ పిట్టల శేషమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు డాక్టర్ పిట్టల శేషమ్మ, వేల్ఫేర్ అసిస్టెంట్ శిరీష, భూత్ కన్వీనర్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## నారా లోకేష్ కు సమస్యలను విన్నవించాం



**ప్యాపిలి, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ రాష్ట్రస్థాయి మండల అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు సమావేశానికి హాజరై రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి మండల సమస్యలను వివరించినట్లు ప్యాపిలి మండల అధ్యక్షులు మెట్టుపల్లి సుదర్శన్ తెలిపారు. సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తామని నారాలోకేష్ హామీ ఇచ్చారాని పేర్కొన్నారు..

## సకాలంలో నూతనలైను ఏర్పాటు



**కోవెలకుంట్ల, డిశంబరు 2,ప్రభాతవార్త**

చెప్పి పనిని సకాలంలో పూర్తి చేసి కాలనీవాసులను అందకారము నుండి రక్షించిన ఎఈ రాంమోహన్‌కు రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి కితాబు ఇచ్చారు. కోవెలకుంట్ల పట్టణంలోని స్వామినగరు కాలనీలో విద్యుత్ తీగలు స్థంబాలు అస్థవ్యస్థము ఉండటము గత నెల 30వ తేదిన వాటిని పునరుద్ధరించాలేక పోతే నూతన లైను అమర్చాలని మంత్రి బిసి రాంమోహన్‌కు అదేశాలు జారీ చేశారు, దీనితో ఎఈ రాంమోహన్ ఉన్నతాదికారులతో చర్చించి యుద్ద ప్రతిపాదిక నూతన విద్యుత్ లైను ఏర్పాటు కాలనీ వాసులను అంద కారము నుండి కాపాడటముతో మంత్రి జనార్ధనరెడ్డి ఎఈ రాంమోహన్‌ను అబినందించారు.

## భూసార పరీక్షల ఆవశ్యకతపై విద్యార్థులకు సదస్సు..



**కోసిగి, డిసెంబరు 2, ప్రభాతవార్త :** భూమిలో పంటలను వేసుకునే ముందు భూసార పరీక్షలను నిర్వహించుకోవాలని, భూసార పరీక్ష కేంద్ర వ్యవసాయాధికారులు ఇందుమతి, కిరణ్‌లు అన్నారు. మంగళవారం ఆత్మ ఆధ్వర్యంలో పాఠశాల భూ ఆరోగ్య పరీక్ష పథకం కింద కోసిగిలోని మోడల్‌స్కూల్ విద్యార్థులకు నేల ఆరోగ్యం, భూసార పరీక్షల ఆవశ్యకత పద్దతిపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు.. కోసిగి మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మొక్కల పెరుగుదలకు పంట నాణ్యతకు ఎరువుల సమతుల్యత పాటించాలన్నారు. ఇందుకు సంబందించి మట్టి పరీక్షలను చేయించుకుని దానికి అనుగుణంగా ఎరువులను వినియోగించుకోవాలన్నారు. గ్రామీణప్రాంతాల్లోని విద్యార్థులకు మట్టి ఆరోగ్యంపై అవగాహన కల్పించుట ద్వారా ఎక్కువ మంది రైతుల కుటుంబాలని చైతన్య పరచవచ్చనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. మట్టి నమూనాలను తీయు పద్దతిని విద్యార్థులకు చూపించి, భూసారపరీక్షలు చేయించుకోవడంలో ఉన్న లాభాలను విద్యార్థులకు తెలియజేసారు. పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వెంకటరమణ,సైన్స్ టీచర్ శైలజ,భూసార పరీక్షకేంద్ర వ్యవసాయాధి కారులు కిరణ్,నవీన్,ఇందుమతి,విఏఏ శిరీషా,యశ్వంత్,ఆత్మ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను ఏకవచనంతో మాట్లాడితే సహించబోం



**హోళగుంద, డిసెంబరు02, ప్రభాతవార్త;** నియోజకవర్గ ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేపై టీడీపీ నాయకులు ఏకవచనంతో మాట్లాడితే సహించబోమని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ షఫీవుల్లా, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, ఎంపీటీసీ మల్లికార్జున, నాయకులు అన్నారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అప్రజాస్వామ్య భాషలో మాట్లాడడం, ఏకవచనంతో సంబోధించడం తగదన్నారు. ఎమ్మెల్యే విరుపాక్షి వేదావతి నదిని పరిశీలించి ట్రాక్టర్ యాజమానులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకున్న తర్వాతనే మాట్లాడడం జరిగిందన్నారు. ఇందులో ఎలాంటి అవాస్తవాలు. నిరాధార ఆరోపణలు లేవన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఇమ్రాన్, వైసీపీ కో కన్వీనర్ లక్ష్మన్న, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండా అమరేష్, నాయకులు రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నందీష్, ఈరన్న, నాగరాజు, అబ్దుల్లా, ఆనంద్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివన్న, శేషి పాల్గొన్నారు.

## విద్యా బోధకుల పోస్టులకై దరఖాస్తుల ఆహ్వానం

**మంత్రాలయం, డిసెంబరు02, ప్రభాతవార్త;**

మండలంలో ఖాళీగా ఉన్న పాఠశాలల్లో విద్యా వలంటీర్లు (విద్యా బోధకులు) నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓలు మొయినుద్దీన్, రాఘన్నలు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ప్రతిపాఠశాలకు కేటాయించిన విద్యా బోధకుల సంఖ్యను పాఠశాలవారీగా, సబ్జెక్టు, మీడియం వారీగా తెలియజేస్తామన్నారు. విద్యాబోధకులుగా పనిచేయాలనుకున్న వారు ఈనెల 5వ తేదీలోపు ఎమ్మార్సీలో విద్యా అర్హతలతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులను 75;25 శాతం నిష్పత్తిలో విద్యా మరియు వృత్తిపరమైన అర్హత మార్కుల ఆధారంగా మెరిట్‌ద్వారా ఎంపిక చేయడం జరుగు తుం న్నారు. ఈనెల 8వ తేదీ నుంచి 07-05-2026 వరకు విద్యాబోధకులు పని చేయాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## స్త్రీ శిశుసంక్షేమశాఖ కమీషనర్‌ను కలిసిన రాష్ట్ర ప్రతినిధుల బృందం



**వెల్దుర్తి,డిసెంబర్2,ప్రభాతవార్త :** గుంటూరులోని స్త్రీ శిశుసంక్షేమశాఖ కార్యాలయంలో ఆ శాఖ కమీషనర్‌ను ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్‌ల సంఘం రాష్ట్ర ప్రతినిధుల బృందం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీల ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతూ కమీషనర్‌కు విన్నవించామన్నారు.మెనూలో మార్పులు చేయాలని, మొబైల్స్‌లో ఆప్స్ పనిఒత్తిడిని తగ్గించాలని,5వ తేదిలోపు నాణ్యమైన వస్తువులు సెంటర్లలో చేర్చాలని, మెనూ చార్జీలు తక్షణమే పెంచాలన్నారు.కొత్త మొబైల్స్‌కు 5జి ఇవ్వాలని,సోనమసూరి బియ్యం ఇవ్వాలని, స్టేషనరి ఇవ్వాలని కమీషనర్‌ను కోరామన్నారు.మీ సమస్యలలో 80 శాతం పరిష్కరించామని, ఇక 20 శాతం సమస్యలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష ్కరిస్తా మన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రతినిధుల బృందం ఏఐటియుసి అనుబంధం తరపున కమీషనర్, సంబంధిత అధికారులకు అభినందనలు తెలిపారు. ఏపి అంగన్‌వాడీవర్కర్స్, హెల్పర్ల సంఘం రాష్ట్ర ప్రతినిధులు జె.లలిత, ఎస్.మంజుల, విజయం, సరోజ, చౌడేశ్వరి, కాంతమ్మ, జులేఖ, తారాదేవి, లక్ష్మీ పాల్గొన్నారు.

## నేటి నుండి అలారుదిన్నె బ్రిడ్జిపై రాకపోకల బంద్

**ఆస్పరి,డిసెంబరు 2,ప్రభాతవార్త:**

నేటి నుండి బళ్ళారి కర్నూలు రహదారిలో ఉన్న ఆలారుదిన్నె బ్రిడ్జి మరమ్మత్తులు చేపడుతుండడంతో వాహనాల రాకపోకలు బంద్ చేస్తున్నట్లు ఆస్పరి సి.ఐ.గంగాధర్ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు భారీ వాహనాలు మరియు 4 చక్రాల వాహనాలు బ్రిడ్జిపైన వెళ్ళడానికి అనుమతి లేదని తెలిపారు. భారీ వాహనాల దారి మళ్ళింపులో భాగంగా వయా పత్తికొండ మీదుగా వెళ్ళాలని తెలిపారు. కావున ఈ విషయం గుర్తుంచుకొని ఎవరు కూడా ఈ బ్రిడ్జిపై వెళ్లరాదన్నారు. రెండు రోజుల పాటు మరమ్మత్తులు ఉంటాయని సి.ఐ.తెలిపారు.

## సాష ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు

**– తల్లి, బిడ్డల సంక్షరణే మా ధ్యేయం – వైద్య దంపతులు యం.కిరణ్‌కుమార్, సి.ఆర్.రేష్మ**



**ఆదోనిలీగల్, డిసెంబరు02, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని సాష ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని వైద్య దంపతులు, స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సి.ఆర్.రేష్మ, చిన్నపిల్లల మరియు నవజాత శిశు వైద్య నిపుణులు యం.కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వారు ప్రభాతవార్త ఆదోని లీగల్ ప్రతినిధి రఘుతో ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి, బిడ్డల సంక్షరణే తమ ధ్యేయమన్నారు. పీసీఓఎస్ (పాలిసిస్టిక్ ఓవేరియన్ సింద్రోమ్) అనేది హార్మోన్ల అసమతుల్యత వల్ల వచ్చే ఒక సమస్య అని, ఇందులో అండాశయాలపై చిన్న తిత్తులు ఏర్పడతాయన్నారు.



**– పీసీఓఎస్ లక్షణాలు**

క్రమరహిత రుతుచక్రం, అధిక ఆండ్రోజెన్ స్థాయిలు మరియు ఇన్సులిన్ నిరోధకత వంటి లక్షణాలు ఉంటాయని, ఈ సమస్యను అర్థం చేసుకోవడానికి అవగాహన పెంచుకోవడం ముఖ్యమని, దీనికి జీవనశైలి మార్పులు, ఆహారం, వ్యాయామం సహాయ పడతాయన్నారు. పీసీఓఎస్ అనగా హార్మోన్ల మార్పుల వల్ల కలిగే సమస్య అని, అండాశయాలలో సరిగా అభివృద్ధి చెందని ఫోలికల్స్ (గుడ్లు ఉండే సంచులు) ఏర్పడతాయని, ఇవి అండోత్సర్గము జరగకుండా ఆపగలవన్నారు. పీసీఓఎస్ లక్షణాలు ఇలా ఉంటాయన్నారు. క్రమరహిత రుతుచక్రం, మొటిమలు, అధిక జుట్టు పెరుగుదల, బరువు పెరగడం, అలోపేసియా (జుట్టు రాలడం) వంటివి జరుగుతాయన్నారు.

**– చికిత్స మరియు నిర్వహణ**

జీవనశైలి మార్పులు... బరువు తగ్గడం, ఆహారం, వ్యాయామం వంటివి చాలా ముఖ్యమన్నారు. ఆహారం ప్రాసెస్ చేసిన కార్బోహైడ్రేట్లు, చక్కెర తగ్గించి, ఫైబర్, ప్రోటీన్లు ఎక్కువగా తీసుకోవాలని, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాలు (బ్రౌన్ రైస్, ఓట్స్) సహాయ పడతాయన్నారు.
వ్యాయామం ; వారానికి కనీసం ఐదు రోజులు, 20 నిమిసాల పాటు మితమైన వ్యాయామం చేయడం వల్ల బరువు తగ్గడమే కాకుండా అండోత్సర్గము మరియు ఇన్సులిన్ స్థాయిలు మెరుగు పడతాయన్నారు.
వైద్య చికిత్స ; అవసరమైతే వైద్యుల మందులను సూచించవచ్చన్నారు.
తమ ఆసుపత్రి వైద్యసేవలను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని వారు కోరారు.

## రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**హాలహర్వి, డిసెంబరు02, ప్రభాతవార్త;** పొదుపు సంఘం ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలని వెలుగు పీడీ రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన హాలహర్వి వెలుగు కార్యాలయంలో పొదుపు సంఘం మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 814 పొదుపు సంఘాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది మండలంలోని పొదుపు సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు రూ.22.49 కోట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే సీఐఎఫ్ రుణాలు 22 మందికి గానూ రూ.50 లక్షలుఇవ్వడం జరిగిందన్నారు. అలాగే స్త్రీ నిధి ద్వారా మండలంలోని పొదుపు సంఘం సభ్యులు రూ.3.20 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు నరసమ్మ, నవీన్, ప్రభావతి, ఏపీఎం నాగార్జున, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మీ, వెలుగు సీసీలు ఆంజనేయులు, నరసన్న, నరసింహా, ఆయా గ్రామాల పొదుపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కౌశలం పరీక్షలను పరిశీలించిన ఎంపీడీఓ



**గడివేముల, డిసెంబరు02, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మండలంలోని అన్ని గ్రామాల్లో చదువుకున్న నిరుద్యోగులుగా ఉన్న యువకలకు నిర్వహిస్తున్న కౌశలం పరీక్షలను మంగళవారం ఎంపీడీఓ వాసు దేవగుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2317 మంది చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారని, అందులో 1677 మంది నిరుద్యోగులకు సర్వే చేశామన్నారు. 103 మంది జాబ్ చేస్తున్నారని తెలిపారు. 332 మంది యువత చదువుకుని ఉద్యోగాలు వద్దని అన్నారని తెలిపారు. ఏడు మంది నిరుద్యోగులు చనిపోయారని, 71 మంది నిరుద్యోగులు గ్రామంలో లేరని, ఇంకా 127 మందికి సర్వే నిర్వహించాలని తెలిపారు. చదువుకున్న నిరుద్యోగులకు గడివేముల మండలంలోని 14 సచివాలయాల్లో, ప్రతి సచివాలయంలో ప్రతినెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు కౌశలం పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు పరీక్షలు ఉంటాయన్నారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద మండలంలోని గ్రామాల్లో గృహాలు నిర్వహించుకోవాలనుకున్న వారు దరఖాస్తుకు ఈనెల 14వ తేదీ వరకు గడువు పొడిగించారన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గోకులం షెడ్‌కు భూమిపూజ చేసిన రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్

**– గోకులం షెడ్‌ను సద్వినియోగం చేసుకోవాలి – రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**



**దేవనకొండ, డిసెంబరు02, ప్రభాతవార్త;** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గోకులం షెడ్‌ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ కోరారు. మంగళవారం మండలంలోని జిల్లెడబుడకల గ్రామంలో లక్ష్మన్న అనే రైతు గోకులం షెడ్‌కు ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ రైతులు, పాడిపరిశ్రమ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. స్థానిక ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైతులు పంటల భీమాను సద్వినియోగం చేసుకోండి



**ఆత్మకూరు,డిసెంబర్02,ప్రభాతవార్త:** పంటలకు రైతులు భీమాలు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి హేమలత అన్నారు. మంగళవారం మండలంలోని కురుకుంద గ్రామంలో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి, జొన్న, మినుము పంటలకు భీమా చేయించుకుంటే దిగుబడి ఆధారంగా పంటల భీమా వర్తిస్తుందని సూచించారు. జొన్న పంటలకు ఎకరానికి రూ.60 ప్రీమియం చెల్లిస్తే రూ.18,800, మినుము పంటకు రూ.48 చెల్లిస్తే రూ.19వేలు, వరి పంటకు ఎకరానికి రూ.126 ప్రీమియం చెల్లిస్తే రూ.42వేలు, శనగ పంటకు ఎకరానికి రూ.84 ప్రీమియం చెల్లిస్తే రూ.28వేలు పొందవచ్చని తెలియజేశారు. మినుము విబిఎన్ 8, విబిఎన్ 9, విబిఎన్ 10 రకాలు మినికిట్స్ రైతులకు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజశేఖర్, విఏఏ షాజిద్‌బాష, ఎంపీఈఓ ముర్తుజావలి, రైతులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఎర్ర మట్టి తరలిస్తే కఠిన చర్యలు



**సి బెలగల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** సిబెలగల్ మండల పరిధిలోని కంబంధాల్ గ్రామంలో మంగళవారం అక్రమంగా తరలించిన ఎర్రమట్టి దుండగుల కు కఠిన చర్యలు తప్పవని ఏడి వెంకటేశ్వర్లు హెచ్చరించారు ఎర్ర మట్టి అక్రమంగా తరలిస్తున్నారని జిల్లా కలెక్టర్ గారికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మైనింగ్ అధికారులకు విచారణకు ఆదేశించారు విచారణలో భాగంగా మైనింగ్ అధికారులు మండల తాసిల్దార్ మండల ఎస్సైతో కలిసి ఎర్రమట్టి తరలింపు ప్రాంతాన్ని తనిఖీ చేయగా అక్కడ ఎటువంటి వాహనాలు లేవని అదేవిధంగా కమ్మదహాళ్ గ్రామంలో రోడ్డు వెంబడి ఎక్సెల స్థలాల్లో తరలించిన ఎర్ర మట్టిని కొలతలు చేశారు ఇదే విషయాన్ని జిల్లా జిల్లా కలెక్టర్ కు రిపోర్టు పంపిస్తామని మైనింగ్ అధికారి ఏడి వెంకటేశ్వర్లు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన బస్సు డ్రైవర్‌లకు జైలు శిక్ష




**ఆదోనిటౌన్, డిసెంబరు02, ప్రభాతవార్త;** డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీల్లో దొరికిన ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన ఇద్దరు డ్రైవర్లకు మంగళవారం జేఎఫ్‌సీఎం కోర్టు శిక్ష విధించింది. టూటౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీల్లో భాగంగా బళ్లారి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న స్లీపర్ బస్సు గీత ట్రావెల్స్‌కు చెందిన డ్రైవర్ గణేష్, ఐవీఆర్ఎస్ ట్రావెల్స్ బస్సుకు చెందిన సుధీర్ మద్యం సేవించి బస్సు నడుపుతుండగా తనిఖీ చేశామన్నారు. బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీ చేయగా బస్సు డ్రైవర్లు మద్యం సేవించి బస్సు నడుపుతున్నారని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సోమవారం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా గణేష్ అనే డ్రైవర్‌కు 15 రోజులు, సుధీర్ అనే డ్రైవర్‌కు 7 రోజులు జైలు శిక్ష విధించారన్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు తరలిస్తామని సీఐ హెచ్చరించారు.

## నేడు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు రాక

**వెల్దుర్తి,డిసెంబర్2,ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన వెల్దుర్తికి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు వస్తున్నారని వెల్దుర్తి సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.వైద్యశాలలో ఏర్పాటుచేసిన ఎక్స్‌రే ప్లాంట్‌ను ప్రారంభించేందుకు వైద్యశాల హెచ్‌డిఎస్ కమిటీ ఛైర్మెన్ అయినటువంటి పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు బుధవారం వస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ ప్రారంభ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, హెచ్‌డిఎస్ కమిటీ సభ్యులు, ప్రముఖులు హాజరు కావాలని ఆయన కోరారు.

## 5న వివిధ కేసులలో సీజ్ అయిన వాహనాలు వేలం



**నందికొట్కూరు,డిసెంబరు 2,ప్రభాతవార్త:** నందికొట్కూరు సర్కిల్ పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలో సారాయి, లిక్కర్ వివిధ కేసులలో పట్టబడి సీజ్ అయిన 10 వాహనాలను నంద్యాల జిల్లా ఎస్పీ మరియు డిప్యూటి కమీషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 5వ తేదీన బ్రాహ్మణకొట్కూరు స్టేషన్ ఆవరణంలో వేలం జరుగుతుందని ఎస్సై తిరుపాల్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ఉదయం 11 గంటలకు జరిగే వేలంలో ఆశక్తి ఉడి పాల్గొనదలచిన వారు స్టేషన్‌లో సంప్రదించి తగిన ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని ఎస్సై తెలిపారు.

## జోనల్ గేమ్స్‌లో ఛాంపియన్ షిప్ సాధించిన నారాయణ స్కూల్ క్రీడాకారులు



**నందికొట్కూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలలో గత నెల 30న క్రాంతినగర్ సిహెచ్ఐ స్కూల్ నందు జరిగిన జోనల్ లెవెల్ గేమ్స్ పోటీలలో నందికొట్కూరు నారాయణ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.మాధవి తెలిపారు. జరిగిన క్రీడలలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంచ్ మెడల్ సాధించారని వ్యాయామోపాధ్యాయుడు విక్రమ్ తెలిపారు. ఛాంపియన్ షిప్ సాధించిన క్రీడాకారులను ఏజిఎం ప్రశాంత్, ఆర్.ఐ.చంద్రమౌళీ, వైస్ ప్రిన్సిపాల్ ఆశ, డీన్ సలీం, ఏవో రాయపరెడ్డి అభినంధించారు.

## 4న శ్రీ తిమ్మ గురుస్వామి, శ్రీముని రంగస్వామి రథోత్సవ వేడుకలు



**తుగ్గలి,డిసెంబరు 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగనేనిదొడ్డి గ్రామం సమీపంలో ఉన్న గద్దవాలిన గౌతమ మమా మునికొండ దివ్య పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ తిమ్మ గురువుస్వామి, శ్రీమునిరంగస్వామి వారి జోడు రథోత్సవ వేడుకలను సద్గురు శ్రీశ్రీశ్రీ నంద్యాల పక్కీరప్ప తాతయ్యస్వామి గురుకుల పీఠం వారి ఆధ్వర్యంలో మేనేజర్ శ్రీనివాసులు సమక్షంలో గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తాదు లతో కలిసి ఈ నెల 4వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు కృష్ణా రెడ్డి,, పూజారి జయసింహాశర్మ తెలిపారు.వారు మాట్లాడుతు 2న కొండపై వెలసిన సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.. ముని రంగస్వామి, కాశీ విశ్వనాథస్వామి, పార్వతిదేవి, తిమ్మగురు స్వాములకు ప్రత్యేక పూజలు, 3న ఉదయం ఆరు గంటలకు శ్రీతిమ్మ గురుస్వామి,శ్రీలక్ష్మిదేవి భూదేవి సమేత ముని రంగస్వామి ఉత్సవాల ఊరేగింపు ను లింగనేనిదొడ్డి రైల్వేస్టేషన్ నుండి కొండడ వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10.30 గంటలకు శ్రీతిమ్మ గురుస్వామి రథోత్సవం, 11.30 గంటలకు పూర్ణాహుతిదేవి, భూదేవి సమేత శ్రీమునిరంగస్వామి వారి కళ్యాణ వవైభోగం, సాయంకాలం 3.30 గంటలకు శ్రీ మునిరంగస్వామి రథోత్సవ వేడుకలను వేరవేరుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాలని కోరారు. శ్రీతిమ్మగురుస్వామి, శ్రీమునిరంగస్వామి తిరుణాల సంధర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ సహాకారంతో న్యూ కేటగిరి విభాగంలో బండలాగుడు పోటీలను న్విహిస్తున్నట్లు నిర్వాహాకులు తలారి రాముడు, దేవేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు సాంబశివారెడ్డి, శాలివాహాన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు హాజరవుతారని వారు తెలిపారు.

## 6వ తేదీన శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి వార్షికోత్సవం



**ఆస్పరి,డిసెంబరు 2,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తంగరడోన గ్రామంలోని నల్లారెడ్డి స్వామి దేవాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ అయ్యప ్పస్వామి 9వ వార్షికోత్సవాన్ని ఈ నెల 6న నిర్వహిస్తున్నట్లు భక్త బృందం తెలిపారు. ఈ సంధర్భంగా స్వామివారి ఆలయంలో ఉదయం 7.30 నుంచి8.30 వరకు అభిషేకం,8.30నుండి11.30 వరకు హోమము, పూర్ణాహూతి, 11.30 నుంచి 12.30 వరకు పడిపూజ, భజన మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని వారు తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాహానంలో ఆశీనులై ఊరేగింపుగా భక్తులకు దర్శనమిస్తారని నిర్వాహాకులు తెలిపారు.

## దాడి కేసులో ముద్దాయికి జైలు శిక్ష

**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోర్టులో విచారణలో ఉన్న కేసులు త్వరితగతిన విచారణ పూర్తి చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొనుటకు కర్నూలు డిఎస్పి శ్రీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్లో క్రైమ్. నెం. 333 /2018 యు/ఎస్ 323, 417, 354, 506, 509 ఆర్/ డబల్యు 34 ఐపిసి కేసులో ఉప్పరి లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిడతల వెంకటస్వామి మరియు పిడతల లక్ష్మీదేవి లపై కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టులో విచారణ జరిగి నేరం రుజువు కాబడినందున అనిల్ కుమార్ జడ్జిగారు ముద్దాయిలకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ కేసులో శిక్ష పడటానికి ఏపీపీ గోపాలకృష్ణ సమర్థవంతంగా వాదనలు వినిపించి సాక్షాలను నిరూపించడంలో కీలకపాత్ర పోషించారు. ఈ కేసులో విచారణ త్వరగా జరగడానికి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టిన కానిస్టేబుల్స్ తిక్క స్వామి మరియు జాన్సన్ లను కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు



**దేవనకొండ, డిసెంబరు02, ప్రభాతవార్త;** సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ జ్యోతి అన్నారు. మంగళారం మండలంలోని పల్లెదొడ్డి గ్రామంలోని సచివాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. సచివాలయాలకు వచ్చే ప్రజల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్ల పనులను ఆమె పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు సతీష్, సునీత, డిజిటల్ అసిస్టెంట్ సుగుణ, సిబ్బంది ఉన్నారు.

## దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

**గడివేముల, డిసెంబరు02, ప్రభాతవార్త;**

మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఏఓ బి.చంద్రారెడ్డి, నంద్యాల డివిజన్ ఇన్‌స్పెక్టర్ పి.హరిచంద్రరెడ్డి, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టారు. 01-03-2025వ తేదీ నుంచి 02-12-2025 వరకు 9 నెలలకు సంబంధించి రూ.1,56,888 ఆదాయం వచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బి.శంకర్‌రెడ్డి, ఎస్.అశోక్, యం.శైలజ, పి.లక్ష్మీదేవి, అర్చకులు ఎం.శ్యామసుందర్‌శర్మ, కె.గిరిధర్, ఆలయ సిబ్బంది, గ్రామపెద్దలు, సేవా సంస్థ వారు పాల్గొన్నారు

# రబీలో ఆరుతడి పంటలకు.. ప్రాధాన్యత ఇవ్వండి

**: ఎస్సార్బిసి చివరి ఆయకట్టువరకు సాగు నీరు అందిస్తాం**

**నంద్యాల, డిశంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి**

రబీ సీజన్‌లో వరి వద్దు, ఆరుతడి పంటలే ముద్దని వాటిని సాగు చేసుకోవాలని ఎస్సార్బిసీ చివరి ఆయకట్టుకు నీరు అందిస్తామమని రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతులశాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి,ముస్లింమైనార్టి న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌లు అన్నారు. మంగళవారము జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాల్లో కలెక్టరు అద్యక్షతన నీటిపారుదల సలహా మండలి సమావేషము నిర్వహించారు. ఇందులో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల.పాపిరెడ్డి అళ్లగడ్డ యంయల్ఎ భూమా అఖిలప్రియ, శ్రీశైలం యంయల్ఎ బుడ్డారాజశేఖరురెడ్డి పాణ్యం యంయల్ఎ గౌరుచరితారెడ్డి నందికోట్కూరు యంయల్ఎ జయసూర్య, ప్రొద్దుటూరు యంయల్ఎ వరదరాజులరెడ్డి జేసి కార్తీక్, కెసి కెనాల్ చైర్మన్ రామలింగారెడ్డి తెలుగుగంగ ప్రాజెక్టు చైర్మన్ సంజీవకుమార రెడ్డి యస్అర్‌బిసి చైర్మన్ రాజశేఖరురెడ్డి సాగునీటి సంఘాల నాయకులు ఇరిగేషన్ అదికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బముగా మంత్రులు మాట్లాడుతూ రబీ పంటలకు సాగు నీరు అందించే అంశముపై సుదీర్ఘంగా చర్చించిన పిదప వరి పంటలకు బదులుగా అరుతడి పంటలను వేసుకోవాలని సూచించారు. కెసికెనాల్ ఎస్సాఅర్‌బిసి ,,తెలుగుగంగ అయకుట్టుల్లో ఎంత మేరకు నీరు విడుదల చేయాలి అనే అంశముపై ఇరిగేషన్ అదికారులతో సమగ్రంగా సమీక్షించామన్నారు.ఎస్సాఅర్‌బిసి చివరి అయకుట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడము జరుగుతుందన్నారు. కెసి కెనాల్ పరిదిలో తుంగభద్రప్రాజెక్టు గేట్లు కొత్తగా నిర్మించముతో తాత్కాలిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అందువల్ల 0-120,120-150కిలో మీటర్ల వరకు ఈ సీజన్‌లో నీటివిడుదల సాద్యము కాదని ఎంయల్‌ఎలకు సూచించారు. రైతులను అదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఏవైనా సమస్యలు తలెత్తితే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిస్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.తెలుగు గంగ అయకట్టు పరిదిలో మార్చి చివరి వరకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. తుంగభద్ర ప్రాజెక్టుగేట్లు చాలా సంవత్సరాల క్రితము నిర్మించడముతో పూర్తిగా దెబ్బతిన్నాయని అ కారణముగా కర్ణాటక ,ఏపి ప్రభుత్వాల సమన్వయంతో కొత్తగాగేట్ల నిర్మాణము చేపట్టినట్లు తెలిపారు. ఏ ప్రాజెక్టు మరమ్మత్తుల సమయంలో నైనా కొంత కాలం ఇబ్బందులు తలెత్తడము సహజమని ఈ పరిస్థితిని రైతు సంఘాల నాయకులు అర్థం చేసుకోవాలని సూచించారు. భవిషత్తులో మరింత పెద్ద సమస్యలు రాకుండా ఉండేందుకే తుంగభద్ర బోర్డు అత్యవసరంగా మరమ్మత్తులు చేపట్టాల్సి వచ్చిందని మంత్రులు చెప్పారు. ఇలాంటి సందర్భాల్లో ప్రజలకు వివరించాల్సిన బాద్యత ప్రజాప్రతినిదులపై ఉందని రాష్ట్రప్రభుత్వం కూడా దీనిపై పూర్తి సహకారము అందిస్తున్నదని తెలిపారు. రివర్స్ పంపింగ్ వంటి ప్రత్యామ్నాయ పద్దతులపై ప్రభుత్వం పరిశీలన చేస్తుందని ఈ మేరకు ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రులు చెప్పారు. రైతుప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగిస్తామని స్పష్టంచేశారు గతంలో రైతులకు నీటి సంఘాల సమావేషాలకు అహ్వానము ఇచ్చే పరిస్తితి కూడ లేకపోయినా నేడు ప్రభుత్వమే రైతులను అహ్వానించి వారి సూచనలు స్వీకరిస్తున్నద ని చెప్పారు. రైతు బాటుంటేనే రాష్ట్ర ప్రభుత్వం బాగుటుందన్న సిద్దాంతముతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రులు స్పష్టం చేశారు. జిల్లా పరిషత్‌చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్‌లో బారీగా వర్షాలుపడి రిజర్వాయర్లు నిండినప్పటికి రబీ పంటలకు నీళ్ల ఇవ్వలేకపోతున్నామన్నారు. తెలుగుగంగ కెసి కాలువల ద్వారా స్థిరీకరించిన అయకుట్టకు డిస్ట్రిబ్యూటరీ సిస్టం సరిగా లేక పోవడము వల్లే నీరు ఇవ్వలేకపోతున్నట్లు చెప్పారు. కలెక్టరు మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లపుడూ కట్టుబడి ఉన్నదని వారికి గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వం ప్రదాన లక్ష్యమని చెప్పారు.




# ఆదోని జిల్లా సాధనకై.. ఐక్యంగా ఉద్యమిద్దాం..!

**- ఆదోని జిల్లాగా ప్రకటించకపోతే యుద్ధమే**

**- కూటమి ప్రభుత్వంపై బుట్టా రేణుక ఫైర్**

**ఆదోనిలీగల్, డిసెంబరు02, ప్రభాతవార్త;**

ఆదోని జిల్లా సాధనకై ఐక్యగా ఉద్యమిద్దామని, ఆదోని జిల్లాగా కూటమి ప్రభుత్వం ప్రకటించకపోతే యుద్ధమేనని వైఎస్సార్సీపీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీ బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆదోని జిల్లా సాధన కమిటీ చేపట్టిన దీక్షలు 16వ రోజుకు చేరుకున్నాయి. పెద్ద ఎత్తున వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు నియోజకవర్గాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చకపోతే పోరాటం ఉదృతం చేస్తామని స్పష్టం చేశారు. ఆదోని ప్రాంతం అన్నివిధాలా అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఆదోని ప్రాంత అభివృద్ధి జిల్లా సాధనతోనే సాధ్యమన్నారు. ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు నియోజకవర్గాలకు అనువుగా ఆదోని ప్రాంతం జిల్లా అయితే అన్నివర్గాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆదోని జిల్లా సాధనకై అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి, నాయకులు నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్‌లు ఫయాజ్, బాలాజీ, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ఆశా డే సమీక్షా సమావేశంలో కీలక సూచనలు




**కర్నూలు, హాస్పటల్ డిసెంబర్ 02 ప్రభాతవార్త :**

ఎర్రబురుజు యుపిహెచ్‌సిలో జరిగిన ఆశా డే సమీక్షా సమావేశంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమా పాల్గొన్నారు. పిల్లలకు 6నెలల నుంచే అదనపు పోషకాహారం ఇవ్వాలిని తెలిపారు. గర్భవతులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ అయ్యేలా చూడాలని, హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి పర్యవేక్షించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ప్రతి బుధవారం, శనివారం టీకాల కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించి గర్భవతులు, 0-5 సంవత్సరాల పిల్లలకు టీకాలు వేయాలని సూచించారు. హెచ్ బి ఎన్ సి సందర్శనల్లో శిశువుల ఆరోగ్యాన్ని పరిశీలించి తల్లులకు మార్గదర్శకాలు ఇవ్వాలని పేర్కొన్నారు. టీకాల స్టాక్, రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజశ్రీ, డీసీఎం ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్దికెరలో కలెక్టర్ .. శాఖల వారీగా సమీక్ష

**– ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించండి : జిల్లా కలెక్టర్**



**మద్దికెర, డిసెంబరు02, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన మద్దికెరలో మంగళవారం జిల్లా కలెక్టర్ సిరి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ప్రగతి నివేదికను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భరత్‌నాయక్, ఎంపీడీఓ కొండయ్య, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## జొన్నగిరి గోల్డ్‌మైన్స్‌ను సంధర్శించిన జాయింట్ కలెక్టర్

**తుగ్గలి,డిసెంబరు 2, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పగిడిరాయి గ్రామ సమీపాన ఉన్న జియో మైసూర్ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖామర్ మంగళవారం సందర్శించారు. ఆయన డడైరెక్టర్, ప్రాజెక్టు హెడ్ మానస్ రంజన్ బిస్వల్ స్వాగతం పలికారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కంపెనీ పరిసరాలను పరిశీలించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. కంపెనీలో ఎంత మంది ఉద్యోగులు ఉన్నాడు. భూమి విస్త్ర్ణం ఎంత, భూమి ఎంత కొనుగోలు చేశారు. లీజుకు ఎంత తీసుకున్నానరు అనే వివరాలు జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ రవి.ఆర్.ఐ. వెంకటరాముడు,మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వోలు రంగన్న, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం టోల్గేట్ వద్ద రివాల్వర్ కలకలం

**శ్రీశైలం ప్రాజెక్టు డిసెంబర్ 2,ప్రభాతవార్త :**

శ్రీశైలం టోల్ గేట్ వద్ద దేవస్థానం సెక్యూరిటీ,స్థానిక పోలీసులు వాహనాల తనిఖీలలో నైన్ ఎమ్ ఎమ్ పిస్టల్ రివాల్వర్ కలకలం రేపింది. దేవస్థానం సెక్యూరిటి సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓవ్యక్తి వద్ద రివాల్వర్ ను గుర్తించారు. రివాల్వర్ కలిగి ఉన్న వ్యక్తి మధ్యప్రదేశ్ కు చెందిన సైబర్ క్రైమ్ ఎస్ఐ అంటూ తన ఐడి కార్డు చూపిస్తూ పోలీసులకు చెప్పాడు. రివాల్వర్,ఐడి కార్డును స్వాదీనం చేసుకుని శ్రీశైలం సిఐ ప్రసాదరావు మధ్యప్రదేశ్ సైబర్ క్రైమ్ ఎస్పీతో మాట్లాడడం జరిగింది. రివాల్వర్ తో దొరికిన వ్యక్తి ఎస్ఐ గోవింద్ అని సీఐ ప్రసాదరావు తెలిపారు.సైబర్ క్రైమ్ ఎస్సై అని తెలియడంతో రివాల్వర్ ని ఐడి కార్డును తిరిగి ఎస్ఐకి అప్పగించారు. తదుపరి వారు శ్రీశైల మల్లన్న దర్శించుకుని వెళ్లారు.



## చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ సిరి

**- విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల భోధన, మధ్యాహ్న భోజనం పరిశీలన**

**ఆలూరు(చిప్పగిరి),డిసెంబరు 2,ప్రభాతవార్త:**

చిప్పగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్.సిరి మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల భోధన, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో అన్ని విభాగాలను పరిశీలించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా 9వ తరగతి విద్యార్థుల్లో 11 మంది నిరంతరం స్కూల్‌కు రాకపోవడంపై కలెక్టర్ దృష్టికి రావడంతో వారి తల్లిదండ్రులతో స్వయంగా ఫోన్ చేసి పాఠశాలకు మీ పిల్లలు రావడంలేదని, వారి హాజరు శాతం తక్కువ ఉందని, అలాగే ఇంటిలో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతు ఎందుకు రావడంలేదని మీ సమస్య ఏంటనీ, ఉపాధ్యాయులు సరిగా భోధిస్తున్నారా లేదా రాకపోవడానికి కారణం ఏమని ప్రశ్నించారు. మీరు పాఠశాలకు రావాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెరగడానికి తల్లిదండ్రులు కూడా భాధ్యత తీసుకోవాలని, పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా భోధన ఉండాలని, విద్యార్థులపై వ్యక్తిగత దృష్టి పెట్టి వారిలో మనోధైర్యం నింపాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్, మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## కుడా అనుమతులు లేకపోతే భవనాలు కూల్చివేస్తాం : కుడా చైర్మన్ సోమిశెట్టి

**మంత్రాలయం, డిసెంబరు02, ప్రభాతవార్త;**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో నిర్మిస్తున్న భవనాలకు కుడా అనుమతులు లేకపోతే తప్పకుండా కూల్చి వేస్తామని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మంత్రాలయంలో మంగళవారం నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాలను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉపేంద్రరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు ఏడు సెంట్ల స్థలంలో ఇంటిని నిర్మించడానికి అనుమతులు ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయన్నారు. అయితే మంత్రాలయంలో ఇంటి నిర్మాణానికి అనుమతులు తీసుకొని అక్రమంగా లాడ్జిలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాంటి వారందరికీ నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు. మంత్రాలయంలో కేవలం ఐదు అంతస్తుల నిర్మాణం వరకే అనుమతులు ఉన్నాయన్నారు. అయితే ఇక్కడ మాత్రం ఏడు, ఎనిమిది అంతస్తుల వరకు భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిసిందన్నారు. కావునా అందరు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. లేనిపక్షంలో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే మంత్రాలయంలో భవనాల నిర్మాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.



## తెలుగు గంగ ఎస్ఈ, కెసి కెనాల్ ఈఈ ప్రతాప్‌ను సస్పెండ్ చేయాలి

**- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

**నంద్యాల, డిసెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధిః**

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో లక్ష ఎకరాల ఆయకట్టు ఉన్నా చివరి ఆయకట్టు వరకు నీళ్ల ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే చివరి ఆయకట్టు వరుకు నీళ్ల ఇచ్చాం. అధికార పార్టీలో ఉన్నా ఈఏడాది వర్షాలు అధికంగా పడినా అధికారులు నీళ్ల వదలకు ఇబ్బందులు పడుతున్నారు. నంద్యాల జిల్లాలోని ఇరిగేషన్ అధికారులకు అవగాహన లేదని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించాలి. రైతుల కోపానికి అడ్డుకట్ట వేయకపోతే అధికారులపై చెయ్యిచేసుకునే తలెత్తేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుపోతున్నారు. ప్రతిసారి సమావేశాలు ఏర్పాటు చేసి అన్నినియోజకవర్గాల సమస్యలు మాట్లాడతారు కానీ ఆళ్లగడ్డ సమస్య వస్తే మాట్లాడకుండా వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. తెలుగుగంగ ఎస్ఈ, కెసి కెనాల్ ఈఈ ప్రతాప్‌ను సస్పెండ్ కానీ ఇతర ప్రాంతానికి బదిలీ చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ డిమాండ్ చేశారు.



## ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ప్రభుత్వం భవిత కేంద్రాలు ఏర్పాటు

**పత్తికొండ,డిసెంబరు 2,ప్రభాతవార్త:**

ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ప్రభుత్వం భవిత కేంద్రాలు ఏర్పాటు చేసిందని, తల్లిదండ్రులు వారిలో మానిసిక ధైర్యాన్ని పెంపొంధించాలని పత్తికొడ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్తానిక భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష విద్యా విభాగం ఆధవ్యంలో నిర్వహించిన ప్రత్యేక అవసరాల పిల్లలకు వైకల్యపు పరీక్షల ప్రత్యేక క్యాంప్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా వేద క్రీడల్లో ప్రతిభ చూపిన ప్రత్యేక అవసరాల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశవంసా పత్రాలు అందజేశారు. వైకల్యం ఉన్న పిల్లలకు సమాజంలో ఒకరిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం భవిత కేంద్రానలు ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తుందన్నారు. ఈ కేంద్రాల్లో వారి లోపాలకు అనుగుణంగా వారికి ప్రత్యేక శిక్షణ అంధించడం జరగుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపోందే దిశగా ప్రోత్సాహించాలన్నారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన పరికరాలను ప్రభుత్వం ఉచితంగా అంధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డా.బి.ఎన్. లోకరాజు, జిల్లా సహిత విద్యా కో ఆర్డినేటర్ సురేంద్రబాబుజి, ఎంఈవోలు రాజారామ్‌మోహాన్, రమేష్, ఐఈఆర్టీలు శ్రీనువాసులు, తేజకుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. పరీక్షల అనంతరం అవసరమైన విద్యార్థులకు రెండు నెలలలో పరికరాలు అంధిస్తామని అఎన్కో సంస్థ ప్రతినిధి ప్రియవర్మ తెలిపారు.



## పికప్ ఆనకట్టలో అనవాలు లేని శవాలు

**- రెండు రోజులకు రెండు మృతదేహాలు లభ్యం..**

**- ఎగువ నుంచి వస్తున్న మృతదేహాలు**

**బండిఆత్మకూరు, డిసెంబరు 2, ప్రభాతవార్తః**


మండల పరిధిలోని సంతజూటూరు సమీపంలో పికప్ అనకట్ట ఉంది. ఇక్కడ జలపాతాళతో పర్యాటకులను ఆకర్శించేవిధంగా ఉంటుంది. దీనికి ఎంతో మంది పర్యాటకులు చూడడానికి వస్తుంటారు. అయితే గత కొన్నిరోజులుగా ఈ పికప్ ఆనకట్ట అనవాలు లేని శవాల కట్టగా మారింది. ఎగువ నుంచి మృతదేహాలు వస్తూనే ఉన్నాయి. ఎగువ ఎక్కడో ఒక చోట వాటిని గుర్త్ంచి చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఎగువన కిందికి దొబ్బేస్తున్నారు. దీంతో సోమవారం ఒక మృతదేహం లభ్యం కాగ, మంగళవారం కూడ మరోక మృతదేహం లభ్యమయింది. బండిఆత్మకూరు మండలంలో పోలీసులు, రెవిన్యూ అధికారులు ఎక్కడ మృతదేహం ఉందని సమాచాం వచ్చినా వాటిని స్వాధీనం చేసుకోని వివరాలు సేకరించి బంధువులకు అప్పగిస్తున్నారు. ఈక్రమంలో సోమవారం లభ్యమైన మృతదేహం రెగడగూడూరు గ్రామానికి చెందిన ఒంటె పెద్దరామయ్యగా బంధువులు గుర్తించడంతో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్లు మంగళవారం కనిపించిన మృతదేహం గుర్తుపట్టడానికి వీలులేకుండా ఉండడంతో సమాచారం తెలియాల్సి ఉందని ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు.



## అభివృద్ధి పనులకు ప్రాధాన్యత

**ప్యాపిలి డిసెంబర్2ప్రభాతవార్త;**

నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. పట్టణంలో డివైడర్లపై సెంటర్ లైటింగ్ పనులకు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పల్స్ సెంటర్ లైటింగ్ స్తంభాలు నిర్మించేందుకు 30 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రోడ్డుపై లైటింగ్ వల్ల వాహనాలకు ఇబ్బంది లేకుండ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## అలా వచ్చారు.. ఇలా వెళ్లారు..!

**- తూతూ మంత్రంగా ఆశా డే..**

**- చుట్టపు చూపుగా నిర్వహిస్తున్న వైద్యులు..**

**- ఆశ వర్కర్లకు సూచలను ఇవ్వని వైద్యాధికారులు..**

**కోసిగి, డిసెంబరు 2, ప్రభాతవార్త**

ఆసుపత్రి విధుల్లో ఒక భాగమైన ఆశ వర్కర్ల్లకు ఏర్పాటు చేసిన ఆశ డే..తూతూ మంత్రంగా కొనసాగింది.. మంగళవారం కోసిగిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశ డే కి సంబందించి ఆశా వర్కర్లు అలా వచ్చారు..ఇలా వెళ్ళారు..అన్న రీతిలో వైద్యులు నిర్వహించారు.

పది నిమిషాలో ్లనే ఈ కార్యక్రమాన్ని ముగించడం విశేషం. ముఖ్యంగా వైద్యులు మాత్రం చుట్టపు చూపుగా అలా వచ్చారు. ఇలా వెళా్లరు..వచ్చిన ఆశ వర్కర ్లకు ఏమి సూచనలు ఇచ్చారో తెలియని పరిస్థితి నెలకుంది..ఉన్న పది నిమిషాల్లో వైదు ్యలు ఏమిచేయకుండా తూతూ మంత్రంగా రెండు మాటలు చెప్పి పంపించినట్లు తెలుస్తోంది..కోసిగి పిహెచ్‌సి పరిధిలోని పలు గ్రామాల్లో వైద్యఆరోగ్యానికి సంబందించిన ఆశ వర్కర్ల్లను ఏర్పాటు చేసారు.. గ్రామాల్లో సరైన సమయంలో వైద్యం అందించే దిశగా ఆశ వర్కర్ల్లనుఏర్పాటు చేసి వారికి అని ్న రకాలుగా ఆరోగ్యంపై పలు సూచలను చేస్తూ వారికి పనివిధానం గురించి తెలిపాలి.. కానీ మంగళవారంమాత్రం కోసిగి పిహెచ్‌సిలో జరిగిన ఈ ఆశ వర్కర్ల డే ను స్వల్ప వ్యవధిలోనే ముగించేసారు.. దీన్ని బట్టి చూస్తే ఒకవైపు వైద్యులకుమరోవైపు ఆశ వర్కర ్లకు ఏమి తెలుసుకోలేని విధానం ఉంది..మరి రోగుల పట్ల ఎలా మసలు కోవాలో కూడా తెలుపకుండా వచ్చిన వారిని కూర్చోపెట్టి సమయాన్ని వృధా చేసుకున్నట్లు తెలుస్తోంది. అసలు ఆశలు ఏమి చేయాలి.. ఎలా ఉండాలి.. అనే విషయాలపైచర్చలు కూడా జరపలేన్నట్లు తెలుస్తోంది. మరి ఇలా సమయపాలన పాటించని వైద్యులపై జిల్లా వైద్యాధికారులు ఏమి చేయలేని స్థితి.గ్రామీణులకు సకాలంలో వైద్యంతో పాటు ఆరోగ్య విషయాలను పట్టించుకోవాల్సిన ఆశ వర్కర్లను ఎందుకు రప్పించారు.. ఎందుకుపంపించారో వారికే తెలియాల్సిందే..ఎలాంటి సందడి లేకుండా నిశ్శబ్దంగా ఆశ డేను నిర్వహించుకోవడం విశేషం..

## పండ్ల తోటలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్




**తుగ్గలి,డిసెంబరు 2,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బొల్లవాని పల్లె గ్రామంలోని రైతులు చంద్రహాస్‌రెడ్డి, సూర్యకాంత్‌రెడ్డి, హారీష్‌కుమార్‌రెడ్డి, జయరాంరెడ్డి, వెంకటరెడ్డి లు జియో మైసూర్ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కాలుష్యం వల్ల పండ్ల తోటలు, పంటల దిగుబడులు రాక తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్. సిరికు ఇచ్చిన ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదులో భాగంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖామర్, పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్, తహాసిల్దార్ రవితో కలిసి పండ్ల తోటలను పరిశీలించి విచారణ చేపట్టారు. పంట పోలాలతో పాటు నీటిలో కాలుష్యం ఏర్పడి పండ్ల మొక్కలు చనిపోతున్నాయని రైతులు జాయింట్ కలెక్టర్ కు వివరించారు. దీనిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.వెంకటరాముడు, మండల సర్వేయర్‌సుధాకర్, వీఆరన్వోలు రంగన్న, రాజేశ్వరి, సచివాలయ సర్వేయర్లు రాజశేఖర్, బిజెపి స్టేట్ సెక్రటరీ గీతా మాదూరి, బిజెపి కిసాన్ మోర్చా స్టేట్ వైస్ ప్రసిడెంట్ హేమ సుందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు,

## హరిజన వాడలో.. దారుణ హత్య..!

**నంద్యాల, డిశంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి :**



జిల్లా కేంద్రమైన నంద్యాలలోని హరిజన వాడలో మంగళవారము తెల్లవారుజామున 3గంటల ప్రాంతములో దారుణ హత్య చోటుచేసుకుంది వివరాలోకి వెల్లితే జిల్లా కేంద్రమైన నంద్యాలలో హరిజనవాడలో పెద్దన్న (20) వ్యక్తి తన వదిన బావమర్ధి చేతిలో హత్యకు గురికాగ మరోక వ్యక్తిఉప్పరిపేటకు చెందన సురేస్‌పైకూడా దిడి చేయడముతో అతను కొన ఊపిరితో అసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు. పెద్దన్న ప్రభుత్వం అసుపత్రిలో సెక్యూర్టి గార్డుగా పని చేస్తున్నాడు అయితే ఈయన అన్న వదిన గతరాత్రి ఇద్దరు కలిసి ఘర్షణ పడుతుండగా మృతుడు అడ్డుపడ్డారు. దీనితో కోపానికి గురై వదిన రామలక్ష్మి తమ్ముడితో కలసి పెద్దన్న విచక్షనా రహితము కత్తితో దాడిచేశాడని పోలీసులు చెప్పారు.దీనితో పెద్దన్న అక్కడిక్కడే మృతి చెందాడని చెప్పారు. అలాగే అయనతో పాటు వచ్చిన మరోవ్యక్తిసురేష్‌పై కూడా దాడి చేయడము జరిగింది.దీనితో తీవ్ర గాయాలు కావడముతో హుటాహుటిన అసుపత్రికి తరలించి చికిత్స జరుపుతున్నట్లు పోలీసులు చెప్పారు.